నవతెలంగాణ
నవ్వుల తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం జనవరి 27, 2025



రాజ్యాంగ నిర్మాతల ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి

- అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి సురేఖ

- ఓసిటీ క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచంలోనే సర్వోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతల ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మంత్రి కొండ సురేఖ ఓసిటీలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 దేశ ప్రజలందరికీ అత్యంత శుభదినమని అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లడంలో ప్రధాన భూమిక రాజ్యాంగానిదేనని మంత్రి సురేఖ అన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిలవడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బల్దియ మేయర్ గుండు సుధారాణి, తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సుధీర్ కుమార్, చైర్మన్ ఆంగోతుఅరుణ తాసిల్దార్ విజయ్ సాగర్. ఎంపీడీవో వెంకటరమణ, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ , దేవస్థానం చైర్మన్ కమ్మ గోని ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, నగర మేయర్ గుండు సుధారాణి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పెద్ది

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావనికి స్ఫూర్తి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని కొనియాడారు. భారతదేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ సునీత ప్రవీణ్ గౌడ్, కడియాల శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ క్లస్టర్ ఇన్చార్జిలు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

గణతంత్రం దినోత్సవ సందర్భంగా ఉద్యోగుల సేవలు గుర్తించి అవార్డులు అందజేశారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి చేతుల మీదుగా ఆదివారం ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఉత్తమ కార్యదర్శులుగా అవార్డు పొందిన సల్లూరి రఘు, కల్లెపు సదానందం, మామిడి సరిత, మొయినుద్దీన్,ఉత్తమ ఈ - పంచాయతీ ఆపరేటర్ షబానలకు వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

శివనగర్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే శివనగర్ పురవీధులందు ప్రభాతబేరి నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పూస నరేంద్రస్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమీటి చైర్ పర్సన్ భాగ్య లక్ష్మి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు శివ, కాంగ్రెస్ నాయకులు శ్రీను, రాజేష్, ఎస్ఎంసి మాజీ అధ్యక్షులు రాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తర్వాత వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు అనంతుల కుమారస్వామి, ఇతర క్లబ్ సభ్యులు ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు క్లబ్ తరపున బహుమతులు వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తిరుపతి, లక్ష్మీనారాయన, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్, రంగచారి, కవిత, సుహాసిని, సుజాత, ధనలక్ష్మి, స్వప్న, భవాని, జ్యోత్స్న, కిరణ్మయి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

అర్హులకు అనుమతి పత్రాలు అందజేసిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వర్ధన్నపేట



అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం మండలంలోని బొక్కలగూడెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాలుగు గ్యారెంటీ పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేసి అర్హత ధ్రువీకరణ పత్రాలను ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఐదుగురు చొప్పున లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందించారు. సభను ఉద్దేశించిమంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం గతంలో మాదిరిగా పూర్వ వైభవం రావాలని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతులకు రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు కాంగ్రెస్ పాలనలో 13 నెలల నుంచి నిరంతరం కష్టపడి తాము ప్రజా సొమ్ము దుర్వినియోగం కాకుండా ఉండేందుకు గ్రామసభలలోని లబ్ధిదారులను నిరుపేదలను ఎంపిక చేసి వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు అహర్నిశలు కష్టపడుతూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ ఎంపీడీవో వెంకటరమణ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఏపిఓ నాగేశ్వర్‌రావు జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలో లబ్ధిదారుల అర్హతల పట్ల పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషా, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే నిరంతర కృషి



-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం కషి చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అనుమతి పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని రాగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. సమావేశాన్ని జాతీయ గీతాన్ని ఆలపించి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలపై ఇచ్చిన ప్రసంగాన్ని స్క్రీన్ ద్వారా తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని, ప్రజలు అధైర్య పడకూడదని సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను ఆర్థిక సమస్యల వలన చేయలేకపోయామని తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించినట్లు వారు తెలిపారు. గ్రామంలో 111 మంది అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దశల వారీగా మండలంలోని అన్ని గ్రామాలలో సంక్షేమ పథకాలు అమలు చేసి అర్హులకు పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఇంచార్జ్ ఎంపీడీవో అంబటి సునీల్ రాజ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఫూల్ సింగ్, పంచాయతీ కార్యదర్శి మాలతి లతోపాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



రైతుకు కాంగ్రెస్‌తో వీడదీయరాని సంబంధం

నవతెలంగాణ-నెక్కొండ

రైతుకు భూమితో ఉన్న సంబంధంలాగానే రైతుకు కాంగ్రెస్‌తో వీడదీయరాని సంబంధం ఉన్నదని, ఆ బలమైన సంబంధంతోనే రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు పథకాలకు జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అనుకున్న లక్ష్యంగా రెండు లక్షల రుణమాఫీ చేపట్టామని, ఉచిత విద్యుత, గ్యాస్ సబ్సిడీతో పాటు పలు పథకాలకు బృహత్తరంగా అమలు పరుస్తున్నామన్నారు. రాజకీయ లబ్దికోసం చిల్లరపార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, జెడ్పీ సిఈఓ రాంరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, మాజీ సర్పంచ్‌లు బానోత్ శ్రీధర్, బానోత్ వెంకన్న, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఏఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఉపాధి హమీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం





రెండు ఆటోలను ఢీకొన్న లారీ

నలుగురు అక్కడికక్కడే మృతి

లారీ డ్రైవర్ మద్యం సేవించడం వల్లే ప్రమాదం

అందరు మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కూలీలే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి, వర్ధన్నపేట, కాశిబుగ్గ

వరంగల్ జిల్లా మామునూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. ఆదివారం ఉదయం 11.30 గంటలకు వరంగల్-ఖమ్మం హైవేపై తొర్రూరు నుండి వరంగల్‌కు వస్తున్న లారీ, వరంగల్ వైపుకు వెళ్తున్న రెండు ఆటోలను వెనుక నుండి ఢీకొనడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడింది. అందులో వున్న ఇనుప విద్యుత్ స్తంభాలు ఆటోలపై పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి వారిని తరలించారు.

నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారే..

మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లలితానగర్ పోలార్‌రోడ్డుకు చెందిన సంతోష్ చౌహాన్ మామునూరులో వుంటూ కొద్ది రోజులు కమ్మరి పనులు చేసి తిరిగి వరంగల్‌లోని గవిచర్ల క్రాస్ రోడ్డుకు రావడానికి మామునూరులో ఆటో ఎక్కారు. ఈ క్రమంలో మామునూరు పోలీసు స్టేషన్ దాటాక ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఈ ప్రమాదంలో నువ్వురు సంతోష్ చౌహాన్ (50), సంతోష్ సతీమణి సమత్ (45), కూతురు పూజ (17), కన్నా (7) మృతిచెందారు. సమత్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది.

నలుగురు క్షతగాత్రులు

ఈ రోడ్డు ప్రమాదంలో సంతోష్ చౌహాన్ పెద్ద కుమారుడు ముఖేష్ (23), కరీమాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ రాపర్తి సాగర్ (45), పున్నేల్‌కు చెందిన ఎండి షకీర్, కక్కిరాలపల్లికి చెందిన ఆటో డ్రైవర్ చిర్ర రాజు (45) తీవ్రంగా గాయపడ్డారు. పున్నేల్‌కు చెందిన ఎండి షకీర్‌కు చెందిన ఆటోలోనే సంతోష్ చౌహాన్ కుటుంబం గవిచర్ల క్రాస్ రోడ్డుకు బయలుదేరింది. కరీమాబాద్‌కు చెందిన రాపర్తి సాగర్ ఆటో ఖాళీగా వరంగల్ వైపుకు వెళ్తుంది. ఈ రెండు ఆటోలను లారీ వెనుక నుండి ఢీకొంది. ఖాళీగా వెళ్తున్న ఆటోకు చెందిన డ్రైవర్ రాపర్తి సాగర్‌కు సైతం గాయాలయ్యాయి. ఇదే లారీ ఇదే రహదారిపై ఈ రోడ్డు ప్రమాదానికి ముందు పంథిని వద్ద కక్కిరాలపల్లి నుండి ఎరువు బస్తాలను తీసుకువెళ్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడి డ్రైవర్ చిర్ర రాజుకు గాయాలయ్యాయి. ఈ ఆటో బొల్లికుంటలోని ఎరువుల దుకాణానికి ఎరువులు తీసుకువెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన జరిగాకే లారీ డ్రైవర్ అతివేగంతో ఈ రెండు ఆటోలను ఢీకొట్టడంతో లారీ బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఇనుప విద్యుత్ స్తంభాలు చెల్లాచెదరుగా ఆటోలపై పడడంతో అందులోని ప్రయాణీకులు ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు చికిత్స పొందుతూ ఎంజిఎం ఆసుపత్రిలో మృతిచెందారు.

మద్యం మత్తులో ప్రమాదం

లారీ డ్రైవర్ మద్యం సేవించి వుండడం వల్లే ఈ రోడ్డు ప్రమాదం సంబవించిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తొర్రూరు నుండి వస్తున్న లారీ పంథిని వద్ద ఆగి వున్న ఆటోను ఢీకొట్టి ఆపకుండా వెళ్తుండడంతో పలువురు డ్రైవర్లు వెంబడించారు. దీంతో లారీని వేగంగా తీసుకువెళ్తూ మామునూరు పోలీసు స్టేషన్ దాటాక పెట్రోల్ పంప్ వద్ద ముందుగా వెళ్తున్న రెండు ఆటోలను వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలో వున్న ఇనుప విద్యుత్ స్తంభాలు ఆటోలపై పడడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, ఎంజిఎంలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. మామునూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనస్థలిని సందర్శించిన కలెక్టర్, పోలీసు కమిషనర్

మామునూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలిని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఎంజిఎం ఆసుపత్రి వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పోలీసుల అదుపులో లారీ డ్రైవర్

మామునూరు రోడ్డు ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ మామునూరు పోలీసుల అదుపులో వున్నట్లు తెలిసింది. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ఈ రోడ్డు ప్రమాదం సంబవించిందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ

ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరామర్శించారు. అత్యవసర వైద్య సేవలన్ని క్షతగాత్రులకు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.



పేదలకు కన్నతల్లి వంటిది కాంగ్రెస్ ప్రభుత్వం

- రాయపర్తి మండలాన్ని అభివద్ధి పదంలో నడిపిస్తా

- ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు

- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు కన్నతల్లి ఉంటదని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేయగా గ్రామస్తులు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలకు చూపించారు. తదుపరి ఎంపీడీఓ కిషన్ లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు146, రేషన్ కార్డులు112, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 6, రైతు భరోసా 702 అర్హులు ప్రస్తుతానికి ఎంపికైనట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 31తేదీ వరకు పథకాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టిందని వివరించారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత తమపై ఉందని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగమణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ ప్రకాష్, ఏపీఓ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఈఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కష్ణమాచార్యులు, యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, పెండ్లి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేదలందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-గీసుగొండ

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. ఆదివారం కోనయమాకుల గ్రామంలో నూతన రేషన్ కార్డులు108,రైతు భరోసా 710 ఎకరాలు,రేషన్ కార్డులో కొత్త పేర్లు కలుపగా 41కాగా మొత్తం149,ఇందిరమ్మ ఇండ్లు 61,26 మంది రైతులకు ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలను,పట్టాలను, లబ్ధిదారులకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 4 పథకాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో వుంటారని అన్నారు. అధికారుల సహకారంతోనే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని, పేదవారికి న్యాయం చేసిన అధికారులను ప్రజలు మరచిపోరాదన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అనుభవం, ముందు చూపున్నా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వజ్ర రాజు, కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మిమండల ప్రత్యేక అధికారి డి.సురేష్, ఎంపిడిఓ కృష్ణవేణి, తహసీల్దార్ ఎండి.రియాజుద్దీన్, ఏవో హరిప్రసాద్‌బాబు, ఏఈఓలు రజినీ, కావ్య, పంచాయతీ కార్యదర్శులు హేమలత, శంకర్‌రావు, అధికార ప్రతినిధి కొమురారెడ్డి, మాజీ ఎంపీపీ సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ కాశీబుగ్గ

బడా కార్పొరేట్ సంస్థల అనుకూల వ్యవసాయ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గవిచర్ల క్రాస్ వద్ద అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలా భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు ఐఎఫ్టియు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ పై కొత్త జాతీయ విధాన ముసాయిధను విడుదల చేసిందని, ఇది గతంలో ఉపసంహరించుకున్న మూడు వ్యవసాయ నల్లచట్టాల ప్రతిరూపమేనని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగం మొత్తం బహుళ జాతి కంపెనీలకు, బడా కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికి ఈ బిల్లు ఉపయోగ పడుతుందన్నారు.కాంట్రాక్ట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావడం వల్ల చిన్న సన్న కారు రైతుల, రిటైల్ మార్కెటింగ్ దెబ్బతిని రైతులను మరింత పేదరికంలో నెట్టి రుణగ్రస్తులను చేస్తుందన్నారు. దేశంలో మెజార్టీ రైతులు తమ భూములలోని వ్యవసాయ కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గతంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన కనీస మద్దతు ధర హక్కు చట్టం హామీని తుంగలో తొక్కిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను కూడా ఎత్తివేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి కోటేశ్వరరావు, ఎండి ఖాన్, బన్న నర్సింగం, ఇనుముల కష్ణ, హరిబాబు, బాషిపాక అశోక్, సాంబయ్య, బండి చంద్రమౌళి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | జనవరి 27 2025 | www.navatelangana.com



అర్హులందరికీ ప్రజా సంక్షేమ ఫలాలు

10వేల కుటుంబాలకు ఆత్మీయ భరోసా

అన్ని రంగాలో జిల్లా అభివృద్ధికి కృషి

హన్మకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తున్నామని, పది వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అందించనున్నట్లు హన్మకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు హన్మకొండలోని పరేడ్ గ్రౌండ్‌లో భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకలలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివరాం నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులను అందించనుందన్నారు. రైతు భరోసాను ప్రభుత్వం రూ.12 వేలకు పెంచిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. కొత్త రేషన్‌కార్డులకు సంబంధించి జిల్లాలో జరిగిన గ్రామసభలలో 32 వేల 987 దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్హులైన నిరుపేదలందరికి కొత్త రేషన్‌కార్డులు ఇస్తామన్నారు. సొంత ఇంటిస్థలం వుండి ఇల్లు లేని వారికి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం ద్వారా సాకారం చేయనున్నట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆ చిన్నారులతో కలెక్టర్ ప్రావీణ్య గ్రూపు ఫోటో దిగి వారిని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాఖడే, అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ సురుజిత్‌నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా నాయకులు కారు ఉపేందర్ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం అందించిన హక్కులు ప్రతీ పౌరునికి దక్కేలా రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలు కావాలన్నారు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కారు ఉపేందర్, ఓరుగంటి సాంబయ్య, గజవెల్లి మౌళి, ధర్నా ప్రభాకర్, పెండ్యాల లక్ష్మణ్, పిండి జెజాలు, కావట్టి కేతమ్మ, ఎండీ షర్ఫుద్దీన్, రాజేశ్వరి, కురుకు రంజిత్, చందు, కవిత, రామక్క పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో రిపబ్లిక్ డే వేడుకలు

నవతెలంగాణ-నక్కలగుట్ట



హంటర్ రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి కాలనీలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ కమిటీ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్‌రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగనిరతిని కొనియాడారు.కాలనీలోని పలు సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధికి పాటుపడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్‌రావు, ఉపాధ్యక్షులు వస్‌కంటి భద్రయ్య, రామ్ గోపాల్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మర్రి రాజేశ్వరరావు, సుధాకర్‌రావు, కిషన్‌రావు కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో అర్హులైన అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాలు, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ సంక్షేమ పథకాలను ప్రారంభించారు.కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు ప్రజలను, పాలన మర్చిపోయి కేవలం వాళ్ల స్వలాభం కోసం డబ్బు సంపాదించే కార్యక్రమమే చేసిందన్నారు. గ్రామాల్లో ఒక రేషన్ కార్డు కావాలా? ఒక ఇల్లు కావాలా?అని ఒక్క నాడు కూడా ప్రజల దగ్గరికి వచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఎలక్షన్ల ముందు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఏవైతే హామీలు ఇచ్చి ఆరు పథకాలు మేము అమలు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా ఇవి కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పి మరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఒక సమావేశ ఏర్పాటు చేసి ఈ నాలుగు పథకాలను ఏ విధంగా అమలు చేయాలి అని ఒక లక్ష్యం పెట్టుకుని దశాదిశా నిర్దేశం చేసి మీ గ్రామాల్లోకి కొంత మందిని పంపించి ఇందిరమ్మ కమిటీ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును కూడా ఎంపిక చేసి అందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటే ఓర్చుకోలేక టిఆర్ఎస్, బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారని విమర్శించారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని, ఎమ్మెల్యేల సిఫారసు మేరకు దళిత, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా ఇంక



కొన్ని ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెడితే దానికి భిన్నంగా మన ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టాలు తెలిసిన మన ఇందిరమ్మ ప్రభుత్వం రైతన్నల కష్టాలు, ఆడబిడ్డల కష్టాలు తెలిసిన ప్రభుత్వంగా ఒక్కొక్కటిగా హామీల నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు.ఈ పథకాల కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని, ఎవరూ ఆ ధైర్య పడొద్దు, ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ అనయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి,ఏఓ అనురాధ, ఏపీవో విజయలక్ష్మి, టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, సొసైటీ చైర్మన్‌లు రాజేష్, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి,జోర్క పూల పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని,అ ర్హులకే ప్రభుత్వ పథకాలని, ఒక అనరుడికి ప్రభుత్వ పథకాలు అందిన మధ్యలోనే ఆపేస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మండలంలోని క్యాతంపల్లిలో ఆదివారం స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోనికి అడుగు పెట్టిందని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 7లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికీ ప్రజల అభివీద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో



నిరుపేద దళితులు అధికంగా ఉన్నారని, ఇచ్చే 3500ఇందిరమ్మ ఇండ్లతో పాటు అదనంగా 2500 మంజూరు చేయాలని మంత్రిని కోరారు.రాష్ట్ర ఆయిల్ సీడ్స్, గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పిఏసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, హనంకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ చైతన్య కుమార్, డిఏఓ రవీందర్ సింగ్, డిఆర్‌డిఓఎం శ్రీను, తాసిల్దార్ జి సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తాం



ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-దామెర

అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి గణతంత్ర దినోత్సవం నుండి అమలు చేయుచున్న అర్హులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. ఆయనకు ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నూతన పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజల మధ్యన పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు.ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ రంగాచారి, విద్యుత్ ఏఈ గుర్రం రమేష్, ఇతర అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, బిల్లా రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, బిక్షపతి, దామెర శంకర్,రాస మల్ల కిరణ్, సొప్పరి రాజేష్, తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఆత్మకూరు : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని గూడెప్పాడ్‌లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు నూతన పథకాలలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ఆదివారం దామెర గ్రామ ప్రజల మధ్య పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ విమల ,ప్రత్యేక అధికారి, నాయకులు ,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



నడికూడ : మండలంలోని చౌటుపర్తి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని అర్హులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నూతన పథకాలలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను గ్రామ ప్రజల మధ్య పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మలహల్రావు, ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూరు

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పి తిరుపతి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కటాక్షపూర్ గ్రామానికి చెందిన బైరబోయిన నాగరాజు(30) వత్తిరీత్యా కారుడ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఆత్మకూరు మండలంలోని కామారం గ్రామానికి చెందిన శ్రీదేవితో 2021లో వివాహం జరిగింది. గత కొద్దిరోజులుగా తను వాడుతున్న ఫోన్‌ని ఎవరో హ్యాక్ చేశారని, తనకు సంబంధించిన సమాచారాన్ని దొంగలిస్తున్నారని, ఈ విషయంలో భార్యతో తరచూ గొడవలు జరుగుతుండగా కొద్దిరోజుల క్రితం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరగగా నచ్చజెప్పి ఇద్దరి కలిసి ఉండాలని పెద్ద మనుషులు చెప్పారు. సంక్రాంతి పండుగకి తన భార్య తన అమ్మగారి ఊరైన కామారం గ్రామానికి వెళ్లగా శనివారం నాగరాజు కామరం గ్రామానికి వెళ్లి సాయంత్రానికి తన స్వగ్రామం కటాక్షపూర్‌కు భార్య పిల్లలతో వచ్చాడు. శుక్రవారం రాత్రి భార్యతో కలిసి భోజనం చేశాక వాంతులు చేసుకుంటుంటే తన భార్య, అమ్మ విజయ ఎందుకు వాంతులు చేసుకుంటున్నావు అని అడగగా నేను పురుగుల మందు తాగాను అని నాగరాజు చెప్పగా వెంటనే 108లో ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి రాజలింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా దుర్మరణం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం 5:30 నిమిషాలకు పోలీస్ స్టేషన్ ఎదురుగా చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎల్కతుర్తి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వాజపేయ్ తల్లి జంగం స్వరూప (బుజ్జమ్మ) మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాలు పరిశీలించి త్వరలోనే ఢీకొట్టిన వాహనాన్ని పట్టుకుంటామని తెలిపారు. ఆమె కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వరంగల్ ఎన్ఐటిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటీ) వరంగల్‌లోని పరిపాలనా భవనం ఎదుట ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుబుది గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన విలువలను గౌరవించడంలో ప్రతిఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఎన్ఐటీ వరంగల్ సమూహం, దేశం పట్ల అకడమిక్ విజయం, పరిశోధన మరియు ఆవిష్కరణల ద్వారా చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజిక్ క్లబ్ , డాన్స్ , దేశభక్తి గీతాలు, నాట్య ప్రదర్శనలు అలరించాయి. సంస్థలో 25ఏండ్లు సేవ పూర్తి చేసిన సిబ్బందిని సర్టిఫికెట్లతో సత్కరించారు. అనంతరం మొక్కలు నాటివేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామంలో సీజన్ వన్ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గెలుపొందిన వారిలో మొదటి ప్రైస్ సిఎస్ఐ పరకాల, రెండవ బహుమతి శంభునిపల్లి కమలాపూర్ మండలం వారు గెలుపొందినారు. గెలుపొందిన వారికి చర్లపల్లి గ్రామం మాజి సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి రూ.20వేల నగదు, సీల్డ్ బహుకరించారు. రెండవ బహుమతి మాజీ ఎంపిటిసి గణపతిరెడ్డి రూ.10వేల నగదుగా, సీల్డ్ బహుపరిచినారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల బిజెపి అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బండి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు నందికొండ వాసుదేవ రెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణ పాల్గొని మాన్ ఆఫ్ ద మ్యాచ్ బెస్ట్ బౌలర్ బెస్ట్ ఫీడర్ అవార్డులు బహుకరించినారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేస్తున్న చర్లపల్లి గ్రామ యూత్ క్రికెట్ అసోసియేషన్ వారు బండి కరుణాకర్ దూడ అనిల్, బండి శివ, బండి శీను, ముదిరాజ్ యూత్ అసోసియేషన్ వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హెల్మెట్లు పంపిణీ

నవతెలంగాణ-దామెర



మండలంలోని ఊరుగొండ గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్ 30ఎలిమెంట్లను ప్రగతి యూత్ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దామెర ఎస్సై కొంక అశోక్ హాజరై హెల్మెట్లను పంపిణీ చేవారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్,మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, రామచందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బిక్షపతి, గొల్లపల్లి రవీందర్, ప్రశాంత్, వినయ్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కిట్స్ క్యాంపస్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవ సంబురాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో 120మంది ఎన్‌సిసి క్యాడెట్‌లచే రిపబ్లిక్‌డే మార్చ్‌పాస్ట్ నిర్వహించగా రాజ్యసభ మాజీ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్‌కుమార్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులు వరంగల్‌లో కిట్స్‌లో ఆధునిక, డిస్ రప్టివ్ సాంకేతికతలను పొందుపరచడం ద్వారా అత్యాధునిక ఆవిష్కరణల కోసం, ఇంక్యుబేషన్, పరిశోధన సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. యువ వర్ధమాన ఇంజనీర్లు దేశం పట్ల దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు. హైబ్రిడ్ బోధన వల్ల విద్యార్థులు డిపెండెంట్ లెర్నింగ్ నుండి స్వతంత్ర అభ్యాసానికి రూపాంతరం చెందారని, ఇది పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్లకు తయారు చేయటానికి దారి తీస్తుందన్నారు. అందుకే బిటెక్‌లో ప్రస్తుత విద్యా సంవత్సరం (2024-25) చివరి సంవత్సరం విద్యార్థులు 350కంటే ఎక్కువ మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లను సాధించారని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక ఆదర్శ పరిశోధకులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. వరంగల్ కిట్స్ కాలేజీ



యాజమాన్యానికి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులందరికీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్, ప్రొఫెసర్ యమ్ శ్రీలత, అసోసియేట్ డీన్ ఎం. నర్సింహారావు, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్, కెప్టెన్ డాక్టర్ ఎం. రణధీర్‌కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, డీన్, ప్రో. ఎల్ సుధీర్‌రెడ్డి హెడ్, సెంటర్ ఫర్ ఐ2ఆర్ఇ, ప్రొఫెసర్ కె. రాజనరేందర్‌రెడ్డి డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, పరీక్షల నియంత్రణాధికారి,(సిఒఇ) ప్రొఫెసర్ విరాజగోపాల్, వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

76వ గణతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం అతిథులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ గౌరవ సభ్యులకు ఫిబ్రవరి మొదటి వారం నుండి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు. క్లబ్‌లో సభ్యత్వం లేని వారు ఏదైనా సమాచారం కోసం వస్తే అభ్యంతరం లేదని, కానీ పదే పదే వచ్చి క్లబ్ వాతావరణాన్ని చెడగొడితే ఊరుకోబోమని హెచ్చరించారు. అర్హత ఉన్న వర్కింగ్ జర్నలిస్టులైన క్లబ్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలుపీవీ మదన్ మోహన్, పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి, శ్రీరాం రాంచందర్, మసకపురి సుధాకర్, తోట సుధాకర్, అర్షం రాజ్ కుమార్, తడక రాజ్ నారాయణ, కంకణాల సంతోష్, మ్యాడం రజినీకుమార్, బూరం ప్రశాంత్, తాల్లపల్లి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీనివాస్, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, అల్లం రాజేష్‌వర్మ, యంసాని



శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్, ఎండీ నయీం, ఆంజనేయులు, ఏఅంజి, సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు వేముల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ హాలోలో జర్నలిస్టుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం జనవరి 27, 2025



ప్రజలు హర్షించేలా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు హర్షించేలా పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని చెప్పారు. ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. జిల్లా పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధి సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



దేశ పౌరులందరికీ పవిత్రమైంది రాజ్యాంగం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హిందువులకు భగవద్గీత, ముస్లీంలకు కురాన్, క్రైస్తవులకు బైబిల్ పవిత్రమైనదని, భారతీయ పౌరులందరికీ కులమతాలకతీతంగా రాజ్యాంగం పవిత్రమైనదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలు కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు బహుమతులు ప్రధానం చేసారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ విష్ణువర్ధన్‌రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, పిపి ఏదులాపురం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు చల్లా మధు, శ్రీనివాస చారి, రఫీక్, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్‌కుమార్, బస్టాండ్ సెంటర్‌లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రాజకీయ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.



ఉత్తమ పోలిగా మధుకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌కు చెందిన భాషబోయిన మధుకర్ ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా ఎస్పీ శబరీష్ చేతుల మీదుగా ఉత్తమ పోలీసు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మూడు సంవత్సరాలుగా కానిస్టేబుల్‌గా మధుకర్ మండల ప్రజలందరికీ సుపరిచితుడన్నారు. ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించడంలో మండలంలోని అన్ని వర్గాల అభిమానాన్ని సంపాదించారని అన్నారు. వృత్తిలో తనదైన శైలిలో రాణిస్తూ మండలంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. అనంతరం మధుకర్‌ను మిత్రులు, శ్రేయోభిలాషులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో డిజిపి స్థాయిలో అవార్డు అందుకున్న మధుకర్ భవిష్యత్తులో వృత్తి పరంగా మరిన్ని పదోన్నతులు పొందాలని మండల ప్రజలు ఆకాంక్షించారు.



భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి పస్రాలోని పార్టీ కార్యాలయంలో, సుందరయ్యనగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. వెంకటరెడ్డి హాజరై జెండావిష్కరించి మాట్లాడారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు, మతాలు, కులాలు,పౌర హక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగాను అంబేద్కర్ రూపొందించారన్నారు. దానిని మార్చాలని కేంద్ర ప్రభుత్వం కుటిల యత్నం చేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉన్నదని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలని, దేశాన్ని ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో హిందూ దేశంగా మార్చాలని చూస్తే ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడారి నాగరాజు, అంబాల మురళి, రామోజీ సువర్ణ, కవిత, రెడ్డి పురుషోత్తంరెడ్డి,క్యాతం సూర్యనారాయణ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఎ

అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర ప్రభుత్వ పథకాలలో భాగంగా ఆదివారం మండలంలోని ముల్లకట్ట గ్రామంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంపీడీవో రాజ్యలక్ష్మీ అధ్యక్షతన కొనసాగింది. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్, మండల ప్రత్యేక అధికారి రామపతి, ఎస్సై తాజుద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఎంపీవో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులకు మంత్రి సీతక్క ఘన నివాళి

నవతెలంగాణ-ములుగు

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయంలో, ములుగు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో, డీసీఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మంత్రి డాక్టర్ దనసరి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయులకు నివాళి అర్పించారు. అనంతరం ములుగు సెయింట్ ఆటోని పాఠశాల విద్యార్థుల తో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతాలాపన నృత్యాన్ని వీక్షించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతీసాంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుతోపాటు, రూ. 500 గ్యాస్ సిలిండర్, మహిళా శక్తి క్యాంటీన్లు, ఉచిత బస్ సౌకర్యం కల్పించామన్నారు. 50వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తోంది. రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తాం. ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరిగిందన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తామని, మహిళల ఆర్థిక స్వావలంభనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ హాస్టళ్లో పౌష్టికాహారం అందిస్తున్నామని, రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ పై దృష్టి పెట్టామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు



పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- భూపాలపల్లి అంబేద్కర్ మైదానంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని, అందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మిలతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుండి 20 వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించిందన్నారు. 21 నుండి 24వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, స్థానిక మున్సిపాల్టీలో ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహించిందన్నారు. జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిదని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. వచ్చిన ప్రతి ధరఖాస్తును జవాబుదారీ తనంగా రిజిష్టర్లలో నమోదు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరుగ్యారెంటీల అమలు తీరు పై నివేదిక సమర్పించారు. అలాగే 62 సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు ప్రతి నెలా 992 క్వింటాళ్ల 479 మందికి అం దిస్తున్నట్టు తెలిపారు. 205 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా 23వేల548మంది రైతుల నుండి ఒక లక్షా 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.202 కోట్లు చెల్లించామని అన్నారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ చెల్లించామన్నారు. అనంతరం నాలుగు పథకాల గురించి వివరించి అర్హులకు అందజేస్తామని చెప్పారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మిలతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర







నవతెలంగాణ- ములుగు

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టం టీఎస దివాకర అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తంగేడు స్టేడియంలో ఆదివారం ఏర్పాటు వేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ డాక్టర్ శబరీష్‌తో కలి సి ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానిం చారు.వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ గీతాలపై చేసిన నృత్యాలను తిలకించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు..

జిల్లాలో మెరుగైన విద్య, వైద్యం, మహిళ అభివృద్ధి, సాధికారతకు చేపట్టిన పనులు, కార్యక్రమాల గురించి తెలిపారు.ఏటూరునాగారంలో 6.28 కోట్లతో కొత్త బస్ డిపో, ములుగులో మోడల్ బస్టాండ్, మంగపేటలో బస్టాండ్ నిర్మిస్తున్నామన్నారు. అలాగే రైతులకు 26 వేల 811 మందికి రెండు లక్షల రుణ మాఫీ జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఒక లక్ష33వేల681 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు డబ్బులు అందజేసినట్టు చెప్పారు. గృహ జ్యోతి పథకం ద్వారా జిల్లాలో 39వేల711 విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు అందించావన్నారు. ఉపాధి హామీ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 15లక్షల82వేల పనిదినాలు కల్పించి, 64వేల 976 మంది కూలీలకు 36కోట్ల 52లక్షలను వేతనంగా అందించామన్నారు. జిల్లాలోని 174 గ్రామ పంచాయితీలలో పారిశుధ్యం నిరంతరం చేపడుతున్నామన్నారు. సిఎం కప్ పోటీలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో 12 పథకాలను సాధించారన్నారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహించనున్న మిని మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించటానికి 10 శాఖలతో రూ.5.33కోట్లు ప్రభుత్వం మంజూరు చేసి 69 పనులను చేపట్టినట్టు చెప్పా రు. అలాగే నాలుగు పథకాలు రైతు భరోసా, నూతన రేషన్ కా ర్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమ లుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామ స భల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటున్నామని, వచ్చిన ప్రతి ధరఖాస్తును రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు పోర్టల్లో నమోదు చేస్తున్నాంమన్నారు.

పోలిస్ శాఖ కట్టుదిట్టం. ..

యువత డ్రగ్స్ కి బానిస అవకుండా పోలిస్‌శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించి, 1,136 మంది యువతకు అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో డ్రగ్స్ ని ర్మూలనకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించి, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. 14 లక్షల విలువగల గంజాయిని స్వాధీనపరుచుకొని 43 మందిని అరెస్ట్ చేశామన్నారు. ప్రజల, పర్యాటకుల రక్షణ కొరకు, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరస్తుల గుర్తింపు కొరకు జాతీయ రహదారి వెంబడి 370 పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గిరిజన మారు మూల ప్రాంతమైన "బంధాల" గ్రామంలో పోలీసుల ఆధ్వ ర్యంలో ఎయిర్టెల్ నెట్‌వర్క్, వరదల సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోలేదన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల తరఫున ఉత్తమ సేవలు అందించిన వారికి జిల్లా కలెక్టర్ దివాకం, ఎస్పీ శబరిష్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రశంసా పత్రాలను అం దించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. ఓఎస్‌డి మహేష్ బాబా గీతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్‌పి సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రభుత్వ పథకాలపై ఆందోళన వద్దు : మంత్రి సీతక్క



నవతెలంగాణ- ములుగు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇచ్చిన హామీలన్నిం అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. ఇప్పటికే పలు పథకాలను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, గతంలో కాకుండా నేడు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ నెల 21నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి జాబితాను ప్రకటించారని, ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని పక్షంలో అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, విడతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలిపారు. కొందరు రాజకీయ పార్టీల నాయకులు కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని అన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో 995 మందికి రైతు భరోసా, 4 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 125 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు 119 నూతన రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, తహసీల్దార్ విజయభాస్కర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దరఖాస్తు నిరంతర ప్రక్రియ : మంత్రి సీతక్క

గోవిందరావుపేట : ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరంలోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. డీఏఓ సురేష్ కుమార్, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ

- అర్హులైలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ అని, రాష్ట్రంలో కోటి మందిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో కోటీశ్వరు లను చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మండలం రాంపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భ రోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథ కాలు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభిం చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందచేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరకాలంలోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని అన్నారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద రూ.12 వేలు పెట్టుబడి సాయం ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేద లకు ఇండ్ల నిర్మాణానికి దశలు వారిగా 5లక్షల రూపాయ లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీక రిస్తున్నామని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొ న్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరి ఆశీర్వాదంతో 13 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఒకే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథ కాలు ప్రారంభించటం శుభపరిణామమని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసిల్దారులు శ్రీనివాస రావు, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప,వైస్ ప్రెసిడెంట్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకే ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే కలెక్టర్

గణపురం : ప్రతి నిరుపేద లబ్ధిదారునికి నాలుగు ప్రభుత్వ పథకాలు అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని బుర్రకాయల గూడెంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. మండల స్పెషల్ ఆఫీసర్ కుమారస్వామి. తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి. ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఏవో ఐలయ్య, ఏపీవో రాజు పంచాయతీ కార్యదర్శి రాజు, టీఏలు శ్రవణ్ కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన అభివృద్ధికి నిరంతరం కృషి

- ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఐటీడీఏ పరిధి గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు. ముందుగా స్కాట్ అండ్‌గైడ్స్, పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐటీడీఏ ద్వారా మినీ మేడారం కోసం రూ.5.33 కోట్లతో 69 పనులు చేపట్టామన్నారు. పూజారులు, వడ్డెలు ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తారన్నారు. 2023-24లో ఇంజినీరింగ్ ద్వారా 95 పనులను రూ.6.12 కోట్లతో చేపట్టగా అందులో 35 పనులు పూర్తికాగా మిగతా 60 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఐటీడీఏ పరిధి 117 అంగన్‌వాడీ కేంద్రాలకు నీతి ఆయోగ్ పథకం ద్వారా రూ.3.5లక్షల చొప్పున ఖర్చు చేసి పనులు చేపట్టామన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద రూ.7.4కోట్లతో 44 సబ్ సెంటర్స్ బిల్డింగ్ పనులు చేపట్టగా 35 పనులకు పూర్తికాగా మిగతావి పురోగతిలో ఉన్నాయన్నారు. ఎస్‌టీడీఎఫ్ 2022-23లో 175 రోడ్డు పనుల కోసం రూ.23.42 కోట్ల ఖర్చు చేసి 165 రోడ్ల పనులు పూర్తి చేసినట్లు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాంకేతిక నైపుణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పీఓ తెలిపారు. అందుకు కావాల్సిన పనిముట్లు, సబ్సిడీలు, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందజేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీడీ పోచం, ఏఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, ఈఈ వీరభద్రం, డీసీఓ శ్రీనివాస్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఎస్సై తాజుద్దీన్, సీడీపీఓ ప్రేమలత, జీసీడీఓ సుగుణ, ఏపీఎంఓ వాగ్యా పాల్గొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని అల్వార్‌బండ తండా గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజల చిరకాల ఆకాంక్షను పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఒకే సారి నాలుగు పథకాలు అమలు చేసి లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకే సారి నాలుగు పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్‌లు మోహన్, శ్రీలత , రాష్ట్ర నాయకులు దిలీప్‌రెడ్డి, జిల్లా నాయకులు మల్లారెడ్డి, నాగేందర్, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, నాగరాజు, రమేష్, ఉపేందర్, సంపత్, అనిల్, అశోక్, గణపతి, కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేస్తాం..

● సంక్షేమ పథకాలను అందజేసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని రెవెన్యూ విలేజ్ మొండ్రాయి గ్రామంలో 1306 మందికి రైతు భరోసా, నిలిబండ తండాలో 67 మంది లబ్ధిదారులకు ఇందిర ఇండ్లు, 123 మందికి కొత్త రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేద రైతులకు ఆత్మీయ భరోసా కింద 19 లబ్ధిదారులకు ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సంక్షేమ పథకాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తుందని, రానున్న ఎన్నికల్లో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో అత్యధికంగా సర్పంచ్‌లను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో కార్యదర్శి నివేదికపై చర్చించిన జిల్లా ప్రతినిధులు



నవతెలంగాణ-జనగామ

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ మహాసభల సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపై జనగామ జిల్లా ప్రతినిధులు చర్చించారు. నివేదికలో పార్టీని బలోపేతం చేసే అంశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం ప్రజలకు అందించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, దళితులు, గిరిజన ఆదివాసిల సమస్యలు, పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు పనిదినాలు పెంచాలని, అసంఘటితరంగ కార్మికులను ఆదుకోవాలని, పోరాటాలకు రూపకల్పన చేయడం జరిగిందని ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా గైడ్ ఎండి అబ్బాస్, కార్యదర్శివర్గ సభ్యులురాపర్తి రాజు, అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తిసోమయ్య, సింగారపు రమేష్, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగుప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందునాయక్, బెల్లంకొండ వెంకటేష్, బోడ నరేందర్, మునిగల రమేష్, ఎండి షబానా, చిట్యాల సోమన్న, గుండెబోయిన రాజు, గంగాపురం మహేందర్, పల్లెల లలిత తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ బ్రాంచిని జనగామ రోడ్డులోకి తరలిస్తున్నాం

● మేనేజర్ శంకర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బచ్చన్నపేట శాఖను ప్రస్తుతం సిద్దిపేట రోడ్డులోని చౌరస్తాలో ఉన్న బ్యాంకు బ్రాంచిని ఇంటి నెంబర్ 1- 16 ఎ జనగామ రోడ్డు లోని ఎస్సార్ పెట్రోల్ బంక్ ప్రక్కనగల ఆవరణలోకి జనవరి 31 లోపు మార్చబడుతున్నట్లుగా శాఖ మేనేజర్ శంకర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చౌరస్తాలో ఉన్నటువంటి శాఖ కార్యాలయం ద్వారా ఖాతాదారులు అందుకున్న సేవలకు మెరుగుపరచడానికి శాఖ కార్యాలయాన్ని మారుస్తున్నట్లు తెలిపారు. ఖాతా దారులు తమ యొక్క ఖాతాలను సులువుగా వినియోగించుకునేందుకు విశాలమైన ఆవరణను సమకూరుస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఖాతాదారుడు మా యొక్క సేవలను అందిపుచ్చుకోవాలని ఈసందర్భంగా ఖాతాదారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్‌లో.. ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మన్సూర్, జిల్లా ఖజానా అధికారి నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి రామారావు నాయక్, జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి స్వరూప, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖాధికారి వసంత, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్, పల్లవి తదితర వివిధ శాఖలకి చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్ధవంతంగా కృషి..

● కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

● ధర్మకంచ మినీస్టేడియంలో..

● ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-జనగామ

నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. ఆదివారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీస్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాంలతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై కలెక్టర్ సందేశాన్ని వివరించారు.

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం దేశంలో గొప్ప వేడుక అని వివరించారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇంద్రమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను జిల్లా ప్రజలకు అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలకు నుకూలంగా చర్యలు తీసుకుం టున్నామన్నారు.

అనంతరం వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ ప్రతిభ వీక్షకులను ఎంతగానో ఆకట్టు కున్నాయి.అదే విధంగా జిల్లా గ్రామీణాభివద్ధి శాఖకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 64 కోట్ల 9 లక్షల చెక్కును, స్త్రీనిధి కింద రూ. 6 కోట్ల 30 లక్షల చెక్కులను మహిళలకు అందజేశారు. అనంతరం పోలీస్, వైద్య, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవన, చేనేత, పౌరసరఫరాలు, వ్యవసాయ, అటవీ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్య శాఖ, విద్యా శాఖ, పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా ఎక్సైజ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీసీపీ, ఏఎస్పీ సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో వసంత, సీపీవో పాపయ్య, డీసీఎస్ఓ సరస్వతి, డీఈఓ రమేష్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి



● ప్రతిపక్షాలు.. ప్రజాభివృద్ధిలో భాగాస్వాములు కావాలి

● మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

షెడ్యూల్ కులాల రిజర్వేషన్ పెంపుకు సుప్రీంకోర్టు అవరోధం కాదు. రాజ్యాంగానికి లోబడి, దేశ, రాష్ట్రంలో పెరిగిన షెడ్యూల్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో తన కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వాదులైన దేశ ప్రజలు రాజ్యాంగ ప్రమాదాన్ని అడ్డుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజ్యాంగ పుణ్యమాని పేద, దళిత, మైనారిటీ వర్గాలకు గౌరవముందని, వ్యతిరేక శక్తులు రాజ్యాంగ పునాదుల్ని కదిలించాలని, మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే ప్రయత్నం, చివరికి సెక్యులర్ పదాన్ని తొలగించాలని, దొడ్డిదారిన రిజర్వేషన్లు ఎత్తివేసి, ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటుపరం చేస్తూనే, రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారన్నారు. దేశ ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రయత్నం జరుగుతున్నదని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తమై ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు అనుకూలంగా ప్రకటించారని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించడం అభినందనీయమన్నారు.

● ఇచ్చిన హామీలు తప్పక అమలు

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీల్లో భాగంగా భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని కాబట్టి సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే ఇంతగా ప్రతిపక్షాలు పసలేని రాజకీయ విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి మాట్లాడాలి తప్ప చౌక భారీ విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు, ఎఎంసీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, లింగాల జగదీష్‌రెడ్డి, పోగుల సారంగపాణి, గన్ను నర్సింహులు, కోళ్ల రవి, గడ్డమీది సురేష్, అజయ్‌రెడ్డి, పోశాల క్రిష్ణమూర్తి, సింగపురం వెంకటయ్య, తెల్లాకుల రామక్రిష్ణ, ఇల్లందుల విజయ్‌లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే ప్రభుత్వం కృషి..

● తీగారంలో నాలుగు పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పేదలకు పెద్దపీట వేయడం ఇందిరమ్మ రాజ్యంలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను మండలంలోని తీగారం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేదలకు ఇందిరమ్మ భరోసానిస్తుందని తెలిపారు. నేటికీ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లే దర్శనమిస్తున్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదలకు అండ అని, ఇందిరమ్మ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ సొసైటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకుర్తి మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, డీఆర్‌డీవో పీడీ మండల ప్రత్యేక అధికారిణి వసంత, మండల స్పెషల్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వాంకుడోత్ హనుమాన్ నాయక్, తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాంనాయక్, మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, తీగారం ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బక్క మహేష్, నాయకులు జలగం కుమార్, ఐలేష్ యాదవ్, అద్దూరి రవీందర్‌రావు, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమంటనే పేదల రాజ్యం





● సంక్షేమ పథకాల పంపిణీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● లబ్ధిదారులకు అర్హత పత్రాల అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇందిరమ్మ రాజ్యమంటేనే పేదప్రజల రాజ్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని తానేదార్ పల్లి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ప్రతిష్టాత్మకమైన నాలుగు ప్రభుత్వ పథకాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీల్లో భాగంగా భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నుగౌరవిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని కాబట్టి సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలి పారు. ఎవరైనా అర్హులైన వారికి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా పంచాయితీ అధికారి, ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి నాగపూరి స్వరూపా రాణి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఏడీఏ వసంత సుగుణ, ఏఓ చంద్రన్ కుమార్, ఏపీవో ప్రేమయ్య, ఏఈఓ ఈశ్వరి, నాయకులు బెలిదే వెంకన్న, ఎఎంసీ డైరెక్టర్ కుమారస్వామి నాయకులు మంతెన ఇంద్రసేనారెడ్డి, దుంపల పద్మారెడ్డి, సురేష్, ఆకుల క్రిష్ణంరాజు, గజవెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనవారందరికీ పథకాలు అందుతాయి

చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలం గార్లగడ్డ తండాలో అర్హులైన పేదవారికి ఆదివారం మంజూరి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎఎంసీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డి, అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి సూచనమేరకు అర్హత పత్రాల జారీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్‌కుమార్, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నల జెండా

● ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలో మువ్వెన్నల జెండా రెపరె పలాడింది. మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో గల తహసీల్దార్‌కార్యాలయం లో తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు, ఐలమ్మ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ లావుడియా మంజుల, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దూలం పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ మహేశ్వరి, బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్, బిఆర్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మిషన్ భగీరథ కార్యాలయంలో డీఈ సంధ్య, పాలకుర్తి రైతు వేదికలో పాలకుర్తి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, మానవ వనరుల కార్యాలయంలో మండల విద్యాశాఖధికారి పోతుగంటి నర్సయ్య, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఉన్నత పాఠశాలలో పాయం శోభారాణిలతోపాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, క్లస్టర్ల రైతు వేదికల ముందు ఏఈఓలు, స్వచ్ఛంద సంస్థలు, ఆటో యూనియన్ల అధ్యక్షులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా గొప్పదని, స్వాతంత్ర సమరయోధులు స్ఫూర్తితో గణతంత్ర వ్యవస్థను సాధించుకున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇన్‌ఛార్జ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, అద్దూరి రవీందర్‌రావు, జలగం కుమార్, వీరమనేని యాకాంతరావు, నలమాస రమేష్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, మారం శ్రీనివాస్, లావుడియా భాస్కర్ నాయక్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో.. ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిద్దిపేట రహదారిలో ఉన్న కార్యాల యాన్ని ఈ సందర్భంగా అందంగా తీర్చిదిద్దారు. డీసీసీఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముందుగా అక్కడికి చేరుకొని స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో జాతీయ నాయకుల త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగాల ఫలితాలు వృధా కాకుండా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, పార్టీ జనగామ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, శ్రీనివాస్, ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్యగౌడ్, చిక్కుడు వెంకటేష్, వంగాళ మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, మేడే శ్రీనివాస్, కృష్ణ స్వామి, సక్కుబాయి, సుంకర శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, డాక్టర్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును పరామర్శించిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయ పడిన జర్నలిస్టుని డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదివారం స్థానిక రవళి నర్సింగ్ హోంలో పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను ఆదివారం జనగామ జిల్లా లో ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా జనగామ మండలం ఎర్రకుంట తండాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు రావడానికి ముందే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కావాలని 50 మందితో సభ వద్దకి వచ్చి ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయించాడని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతో కావాలని గొడవ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూశారని ఆరోపించారు.ప్రజలపై, కాంగ్రెస్ నాయకులపై చేసిన దాడిలో గాయపడిన జర్నలిస్ట్ ఉపేందర్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి సంబధిత డాక్టర్ రాజమౌళితో మాట్లాడి సరైన వైద్యం అందించాలని కోరారు.



ఘనంగా.. గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆవిష్కరించి అభివాదం చేశారు. జిల్లా ప్రగతి వివరాల నివేదికను కలెక్టర్ వివరించారు. పోలీసుల నుండి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభివాదం స్వీకరించారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు ఆకట్టుకున్నాయి. జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన 'పుర' పదవీకాలం

- కౌన్సిలర్ల పదవులకు ఐదేండ్లు పూర్తి
- నేటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన



నవతెలంగాణ-మహబూబాబాద్

పురపాలక సంఘం సభ్యుల పదవీకాలం జనవరి 26తో పూర్తయింది జనవరి 27 నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో కౌన్సిలర్‌ల పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తి అయింది. మహబూబాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, 82 వార్డు కౌన్సిలర్‌ల పదవీ కాలం పూర్తయింది. ప్రస్తుత కౌన్సిలర్లు 2020 జనవరి 26న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు ఇప్పటికే గ్రామాలు, మండలాలు జెడ్పీలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండగా సోమవారం నుంచి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందిది. ఎంపీటీసీలు జడ్పీటీసీలు, మున్సిపాలిటీల కౌన్సిలర్‌ల పదవీ కాలం కూడా ఇప్పటికే పూర్తి కావడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. మహబూబాబాద్ జిల్లాలో మానుకోట, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ నాలుగు మున్సిపాలిటీ లున్నాయి. ఉ ఇందులో 82 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరందరూ పదవీకాలం పూర్తయింది.

పైలెట్ ప్రాజక్ట్‌గా కొత్తూరు(జి)

- స్పెషల్ ఆఫీసర్ నరసింహామూర్తి

నవతెలంగాణ-కురవి



మండలంలోని కొత్తూరు (జి)ని పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసి గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులుకు హామీ పత్రాలు ఆదివారం స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి అందజేశారు. సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ సభ ప్రారంభం కాగానే మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క సందేశం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అందరికీ చూపించారు. తర్వాత అధికారులు జాబితాలో సుక్క వెంకట నరసమ్మకు, రైతు భరోసాలో కట్ల నవీన్‌కుమార్‌కు, వెంపటి శ్రీను, రేషన్ కార్డులో నవీన్ కుమార్‌కు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అప్పాల వెంకటమ్మకు పథకాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కురవి తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో వీరబాబు, ఏవో నరసింహారావు, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ కొర్పి రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, , కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిరా మోహన్‌రావు , మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, టౌన్ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం, మాజీ ఆలయ చైర్మన్ రామునాయక్ , మాజీ సర్పంచ్ తుకారంనాయక్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వద్దుల శోభ, సురేందర్‌రెడ్డి, కురవి యూత్ అధ్యక్షులు దడిగల శరత్, యూత్ ఉపాధ్యక్షులు కొర్పి అనిల్, కొత్తూరు(జి) గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య, రేకులతండా గ్రామపార్టీ అధ్యక్షులు బానోతు లాలునాయక్, బంజరాయితండా గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్‌నాయక్, చేబోలి సురేష్, గోపానాయక్, మదర్, గాంధీ నాయక్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యాధికారి సురేష్‌కుమార్‌కు ప్రశంసాపత్రం ప్రధానం..

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రం లోని ప్రభుత్వ పశు వైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న పశు వైద్య అధికారి వి.సురేష్‌కుమార్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగ సేవలకు గాను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆదివారం ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. పశువైద్య అధికారిగా తన విధులు సక్రమంగా నిర్వహించడం అభినందనీయమని, జిల్లా కేంద్రంలోని మానుకోటలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాన్ని సురేష్ కు అందజేసి జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. కాగా గత కొన్ని నెలల కితమే డోర్నకల్ మండలం నుండి విధులలోకి వచ్చి బాధ్యత గా విధులు నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్‌చే ప్రశంసలు అందుకున్న సురేష్ కుమార్‌ను మండలానికి చెందిన పలువురు అభినందించారు.

అనిల్ కుమార్ విశిష్ట ప్రశంసాపత్రం ప్రధానం..

నవతెలంగాణ-తొర్రూర్



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్‌కుమార్ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. అనిల్ కుమార్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న అనిల్ కుమార్‌ను జిల్లా ఇంటర్ అధికారి మదర్‌గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం, స్థానిక ఎస్సై చిర్రా రమేష్‌బాబులు అభినందించారు.

జైలర్ శ్రీనివాసరావుకు ఉత్తమసేవా అవార్డు, రివార్డు ప్రధానం..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా సబ్ జైలు జైలర్ శ్రీనివాసరావు ఉత్తమసేవా అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్రా చేతులమీదుగా అవార్డును అందుకున్నాడు. గత రెండు దశాబ్దాలుగా తన విధుల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరిస్తూ నిజాయితీ గల పోలీస్ అధికారిగా పేరుతెచ్చుకున్న శ్రీనివాసరావు అవార్డుతో పాటు రివార్డును కూడా అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా జైలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈఅవార్డు రావడం ద్వారా తన విధుల నిర్వహణలో మరింత బాధ్యతను పెంచిందన్నారు.అభినందించిన వారిలో జిల్లా జైళ్ల అధికారి విజయ్ డేనీ, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, నేనుసైతం స్వచ్ఛంద సేవా బాధ్యులు మహ్మద్ సలీమా, దళిత హిందూ పరిషత్ నాయకులు గొర్రె చిట్టిబాబు, డిప్యూటీ జైలర్ పట్టేం భిక్షపతి, సదా నిరంజన్, ఖలీల్, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ..

- అర్హులకు మాత్రమే రైతు భరోసా, ఆత్మీయ భరోసా...
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ పాలనలోకి వచ్చాకే నిజమైన పేదలకు సంక్షేమాలు సక్రమంగా అందుతున్నాయని, గత పదేళ్లలో నాయకులు పేద ప్రజలను మోసం చేసి ప్రజలను మోసగించారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గత పాలకులు ముప్పై ఏండ్లు నియోజకవర్గాన్ని వెనుబాటుతనానికి గురి చేశారని, కేవలం స్వార్ధ ప్రయోజనాలు కలిగిన పనులు చేసుకుని ప్రజా అభ్యున్నతిని గాలికి వదిలేశారని, తాను ఎన్నికైన ఏడాదిలోనే ముప్పై ఏండ్ల అభివద్ధి పనులు ప్రతిపాదనలోకి తెచ్చి అమలు చేయటానికి కృషి చేస్తున్నానన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని లూనావత్ తండాలో ప్రారంభించారు. మండలంలో పైలెట్ గ్రామంగా ఎన్నికైన లూనావత్ తండాలో సాగుకు యోగ్యమైన 218మందికి రైతు భరోసా, ఆత్మీయ భరోసా 6కి, ఇందిరమ్మ ఇండ్లు 15మందికి అర్హత పత్రాలు అందించారు. అదే విధంగా నూతన రేషన్ కార్డులు, రేషన్ నిరంతర ప్రక్రియ అని లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించి ఎప్పుడైనా దరఖాస్తులు చేసుకోవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

- నియోజకవర్గ అభివృద్ధికి బాటలు..

పదేళ్లుగా పాలనలో కనీసం 3వేల ఇండ్లు కూడా



ఇవ్వకుండా గత పాలన కొనసాగిందని, ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి స్వార్ధ ప్రయోజనాలు చూసుకున్న నాయకుడు నేడు తానే అన్ని చేశానని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. తాను చేసిన అభివృద్ధి మరిపెడ బస్టాండ్ ను చూస్తే సరిపోతుందని, ప్రజా అభ్యున్నతికి, ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే కురవికి రూ. 160కోట్లతోఇంటిగ్రేటెడ్ పాఠశాల, డోర్నకల్‌కు ఐటీఐ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, రానున్న రోజుల్లో డ్రైపోర్టుకు కృషి, మరిపెడకు వ్యవసాయ మార్కెట్, మునిసిఫ్ కోర్టు, సబ్ రిజిస్టార్ కార్యాలయం, వంద పడకల ఆస్పత్రిల మంజురుకు కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, ఆర్డీవో జి.గణేష్, ప్రత్యేక అధికారి కిరణ్, తహసీల్దార్ డి.సైదులు, ఏవో వీరాసింగ్, ఎంపీడీవో విజయ, ఎంపీవో సోమ్లానాయక్, ఏపీవో మంగమ్మ, ఆర్ఐ శరత్ చంద్ర, కార్యదర్శులు లెనిన్, మధూకర్, యామిని, శైలజ, హారిక, విజయకుమారి, శ్రీనివాస్, అశోక్, మండల నాయకులు కోట



వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, మెంచు అశోక్, గుండగాని వెంకన్న, సోమన్న, షేక్ యాకుబ్ పాషా, యూత్ అధ్యక్షుడు నరేష్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

- పథకాలను ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

కాంగ్రెస్ అంటేనే నమ్మకమని, పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటు పాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, మెంచు అశోక్, గుండగాని వెంకన్న, సోమన్న, షేక్ యాకుబ్ పాషా, యూత్ అధ్యక్షుడు నరేష్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

- సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

చిన్నగూడూరు:

మండలంలోని తుమ్మలచెరువు తండా గ్రామ పంచాయతీలో ఆదివారం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామారావు అధ్యక్షతన జరిగిన నాలుగు పథకాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భీమ్లానాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శులు నగేష్, కిరణ్, సుధాకర్, సీనియర్ నాయకులు బిక్కు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, చాట్ల రామచంద్రు, బత్తెం రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జహంగీర్, ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, గంగారబోయిన శ్రీను, డోర్నకల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, సేవ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో 'యువత' పాత్ర కీలకం



- సుంకరి 'చైతన్య-శ్రీను' దంపతుల సేవలు అభినందనీయం
- పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

సామాజిక సేవలో యువత పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ సేవా ధృక్పథం కలిగి ఉండాలని పాలకుర్తి



నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రాజారామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన దాత సుంకరి చైతన్య-శ్రీను దంపతులు తమ సొంత ఖర్చులతో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులకు 1000 దుప్పట్లు పంపిణీ, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే, దాతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేసినప్పుడే ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకోవడానికి తమకు తోచిన రీతిలో ఇతరులకు తోడ్పాటునందించాలన్నారు. సుంకరి చైతన్య -శ్రీను దంపతులను ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆయన గతంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ లు అందించారని, ఇప్పుడు 1000 మంది వృద్ధులకు దుప్పట్లు, గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ వారు ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం వారిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

- ప్రభుత్వ సంకల్పానికి అనుకూలంగా సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి అనుకూలంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ప్రయోజనం చేకూరేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ బానోతు గోపాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, సంకెపల్లి రవీందర్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు సీతారాంనాయక్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జాను, ఓరిగంటి సతీష్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, చిలుక దేవేంద్ర, సంజీవరావు, బెడద మంజుల, చిలుక సంపత్, కందుల యాకరాజు, ఉప్పలయ్య, కుమారస్వామి, సమ్మయ్య, సుంకరి యాకయ్య, నర్సమ్మ, జయమ్మ, శోభ, సరోజ, కృష్ణస్వామి, ప్రభాస్, నవీన్‌లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం గాంధీనగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్‌లు లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిజమైన అర్హులకు



మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ఇందులో ఎటువంటి పైరవీలకు, అవినీతి జరగడానికి తావు లేదని తేల్చి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 లక్షల పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్



నాథ్‌కేకన్, ఆర్డీవో కృష్ణవేణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, ఎమ్మార్వో దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో క్రాంతికుమారి అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఐలయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళి..

నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని ఐలయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన కొత్తగూడెం జిల్లా మాజీ కార్యదర్శి కాసాని ఐలయ్య సంతాప సభను ఆదివారం స్థానిక మంగపతిరావు భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమానికి కాసాని ఐలయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరాస్వామి, చింత మౌనిక, 2వ శాఖ కార్యదర్శి అలువాల రామకృష్ణ, వివిధ శాఖల కమిటీ సభ్యులు గుండెటి వీరభద్రం, తాళ్లపల్లి శంకర్, సంగు నాగరాజు, టి.నాగేశ్వరరావు, ఉమావతి, బి.నరేష్, వి.చందు, వెంకటగిరి, జీపీ కార్మికుడు, జితేందర్ తదితరులు ఉన్నారు.

తొర్రూర్ మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపిస్తా..

- మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిఅన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం వేడుక ఘనంగా జరిగింది. చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈచివరి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్, సభ్యులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని అభినందించారు. పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర



ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. తక్షణ బాధ్యతల నుంచి విరమించినా, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందరూ అందుబాటులో ఉండాలని, సమాజానికి తాము చేసిన సేవలు సదా గుర్తుండిపోతాయని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి చైర్మన్, సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి, వారికి మరెన్నో విజయాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనర్ శాంతికుమార్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, కాకిరాల హరిప్రసాద్, ఎన్ఆర్ఐ రాజేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు భూసాని రాము, తూఱం రోజా, సంగీత. పేర్ల యమునా, సునీత, నరుకుటి గజానంద్, చేకిలేల అలివేలు, దొంగరి రేవతి, కర్నే నాగజ్యోతి, గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల మాధవి, కో-ఆప్షన్ సభ్యులు. గుండాల ఏకాంత, కుర్ర కవితా, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, మేనేజర్ కట్టా స్వామి, ఆర్ఐ రాజయ్య, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

- జల్లే జయరాజు సీఐటీయూ మండల కార్యదర్శి

నవతెలంగాణ-ఇనుగుర్తి



హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో హమాలీ కార్మికులు అల్లపు రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐటీయూమండల కార్యదర్శి జల్లే జయరాజ్ పాల్గొని ప్రసంగించారు . అసంఘటిత రంగమైన హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు ఎలాంటి బెనిఫిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి 1న ఇనుగుర్తి మండల కేంద్రంలో జరిగే హామాలి కార్మికుల మండల సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, మండల నాయకులు గంజి సంజీవరెడ్డి, బిల్డింగ్ రంగం సీఐటీయూ నాయకులు ఆవుల వెంకన్న, సీనియర్ నాయకులు బండి సత్యం, హమాలీ నాయకులు మార్క సూరయ్య, మాలి జంపయ్య, కొంతం సోమయ్య, పింగిలి ప్రభాకర్, కొమ్మనబోయిన ఏకాంబ్రం బొల్లు కృష్ణ సంగం రమేష్, కుల్ల సాంబయ్యలు పాల్గొన్నారు.

సీఐ భిక్షపతి ఉద్యోగులకు అవార్డుల ప్రధానం..

నవతెలంగాణ-గూడూరు



ఎక్సైజ్ శాఖలో ఉత్తమ సేవలందించిన గూడూరు స్టేషన్ సీఐ ఎన్. భిక్షపతి, హెడ్‌కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్, కె.సుధాకర్‌లను అవార్డులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్‌లో వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు అవార్డు లను ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ (అంజన్ రావు మాట్లాడుతూ ఒకే స్టేషన్ నుంచి ముగ్గురు రాష్ట్ర ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి అవార్డుకు ఎంపిక కావటం అభినందనీయమని ప్రశంసించారు.

నవతెలంగాణ 6
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
సోమవారం జనవరి 27, 2025

మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో విజేతలకు మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ హాజరై .స్థానిక నాయకులతో కలసి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏనుగు లచ్చిరెడ్డి, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య, గరిమిళ్ళపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధాసారపు సదానందం ఉప్పల రాజు, మాజీ సర్పంచ్ సోరుపాక సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామచందర్, మల్లయ్య, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

జర్నలిస్ట్ అవార్డును అందుకున్న అవార్డు గ్రహీత ప్రజాపక్షం చిట్యాల మండలం పాత్రికేయుడు కాత్రేవుల ఐలన్నను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ మిత్రులు ఐలన్నకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తమ కథనాలు రాసి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అవార్డు ఎంపికైనందుకు తోటి జర్నలిస్టుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల తరఫున ఎన్నో కథనాలు రాసి ఉత్తమ అవార్డులు అందుకోవడంలో చిట్యాల మండల రిపోర్టర్లు ముందుంటారని అన్నారు. ప్రతి సంవత్సరం ఉత్తమంగా కథనాలు రాసిన వారికి తప్పకుండా ఉత్తమ సన్మానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు, మాజీ సీనియర్ జర్నలిస్టులు చింతల రమేష్, రంగాచార్యులు, చింతల మహేందర్, పుల్ల రవితేజ, వెల్దండి సత్యం, చింతల రాజశేఖర్, గుర్రం శంకర్, కోడెల సదానందం, బోల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై అశోక్

నవతెలంగాణ-గణపురం



గణపురం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రేఖ అశోక్ ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. కలెక్టర్ రాహుల్ శర్మ. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే. చేతులు మీదుగా అవార్డు అందుకున్నాడు. 76వ గణతంత్ర వేడుకల్లో అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ గంజాయి. గుడుంబా. పై ఉక్కు పాదం మోపినందుకు గుర్తించి ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందించారు.

ఉత్తమ ఉద్యోగిగా గంగాధర రాజు

నవతెలంగాణ-చిట్యాల



76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన గంగాధర రాజు భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతల మీదుగా మండల కేంద్రంలోని పౌరసరఫరాల సంస్థలో పనిచేస్తున్న సూపరిండెంట్ గంగాధర రాజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గంగాధర రాజు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తనకు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు జిల్లా కలెక్టర్ కు రాహుల్ శర్మ కు సంబంధిత అధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. తను చేస్తున్న పని గుర్తించి తనకు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందజేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రసంశా పత్రాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ఉత్తమ సేవలను అందించినందుకు పలువురు అధికారులకు ఉత్తమ ప్రసంశ పత్రాలు అందుకున్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రములో కలెక్టర్ రాహుల్ శర్మఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కిరణ్ కరే,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ట్రేడ్ చైర్మన్ ప్రకాస్ రెడ్డి చేతులమీదుగా మండల ఉపాధిహామీ పథకం ఎపిఓ గిరి హరీష్,పెద్దతూ%శీ%డ్ల పంచాయతీ కార్యదర్శి పి.సతీష్ లు ప్రసంశ పత్రాలు అందుకున్నారు.

ఉపాధి హామీ ఈసీ రాజుకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలో ఉపాధి హామీ ఈసి చేల్పూరి రాజుకు ఉత్తమ అవార్డును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, రాష్ట్ర ట్రెండ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో అందుకున్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈ అవార్డు అందుకున్నాడు.

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఉమామహేశ్వరి

నవతెలంగాణ-మహదేవపూర్



భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఐసీడీఎస్ పరిధి పలుగుల అంగ న్వాడీ సెంటర్-2 అంగన్‌వాడీ టీచర్ ఉమామహేశ్వరికి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డు లభించింది భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డును ఆమె ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు, సూపర్వైజర్లు, గ్రామస్తులు అభినందించారు.

ఉత్తమ తహసీల్దార్‌గా హేమ

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల తహసీల్దార్ ఎన్ హేమ జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హేమకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

ఎస్సై తమాషారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం నూతన ఎస్సై తమషారెడ్డిని ఆదివారం కిరాణా వ్యాపారస్తులు కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధసిరి మధు, సత్య నారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





















నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహసీల్దార్, మండల పరిషత్, పీఏసీఎస్ కార్యాలయాలు, కొయ్యూర్ పోలిస్‌స్టేషన్, అటవీశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ, అన్ని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, హమాలీ సంఘం, కార్మిక సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అవినాష్, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యాంసుందర్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, ఏఎమ్మార్ హెడ్ ప్రభాకర్ రెడ్డి, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్, ప్రిన్స్‌పాల్ విజయ దేవి, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తాహసీల్దార కార్యాలయంలో తాహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీఓ ఎల్ భాస్కర్, పోలిస్ స్టేషన్‌లో ఎస్సై రేఖ అశోక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, పశు వైద్య శాఖ అధికారి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రేపాక రాజేందర్, బీఆర్ఎస్ కార్యాలయంలో మోతే కరుణాకర్‌రెడ్డి, కాకతీయ ప్రెస్ క్లబ్‌లో తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అంబేద్కర్ సంఘం కార్యాలయంలో తిక్క సంపత్, కేటీపీపీ సీఈ శ్రీ ప్రకాష్. జాతీయ జెండాను ఆవిష్కరించారు.

టేకుమట్ల : ఆదివారం టేకుమట్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో 76వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తహసీల్దార్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. స్థానిక పోలిస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎస్సై దాసరి సుధాకర్ ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు.

చిట్యాల: మండలవ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హేమ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, సివిల్ దవఖానాలో సూపరిండెంట్ శ్రీకాంత్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ క్రాంతికుమార్‌రెడ్డి, పోలిస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రావణ్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ మల్లేష్‌యాదవ్, అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మహదేవపూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేదరిక నిర్మూలన, మహిళా అభ్యున్నత, నిరుద్యోగుల కోసం వివిధ దేశాల నుండి పెట్టుబడులను తీసుకువచ్చి అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడని అన్నారు.

పీఏసీఎస్ కార్యాలయంలో

మహదేవపూర్ : మహదేవపూర్ పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. మహిళలను ప్రోత్సహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్లు, సహకార బ్యాంకు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండలంలో

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలం కేంద్రంతోపాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తాసిల్దార్ ప్రహ్లాద రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్, సీఐ రామచంద్రరావు, ఎస్సై కే పవన్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసయ్య, హెచ్ఎంలు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

భూపాలపల్లి టౌన్ : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ ఆధ్వరజాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేడుకలు చేసుకున్నారు. జిల్లా కార్యదర్శి జోగుల రాజు, దుర్గం బిక్షపతి,మొలుగురు రవీందర్, జేరుపోతుల సనత్ కుమార్(జీవన్), రడపాక విజయ్,అంబాల శ్రీనివాస్, నాలిక అశోక్, గాదేపాక అజయ్, గజ్జె రాజు కుమార్, షీలపాక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో గణతంత్ర వేడుకలు

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు జవహర్‌నగర్ కాలనీ యూత్ అధ్యక్షుడు చల్లగురుగుల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. 8,27వ వార్డ్ జవహర్‌నగర్ కాలనీ ప్రజలు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో ...

కోల్‌బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని జీఎం కార్యాలయంలో, కాకతీయ స్టేడియంలో ఆవిష్కరించారు. అనంతరం కాకతీయ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సత్కరించారు. జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రేగొండ : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారి వెంకటేశ్వర్‌రావు, పోలిస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్ సందీప్ కుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజేందర్, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీనివాస్, కృషి వికాస్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తక్కలపల్లి క్రాంతి, ఇన్‌స్పైర్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మాడగని నరేష్, రేగొండ ఎంజెపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు. నాయకులు పున్నం రవి, నాంసాని రాంబాబు, బొజ్జం రవి, ఏనుగు రవీందర్ రెడ్డి, మేకల రవికుమార్, కోలేపాక ప్రసంగి, యూత్ సభ్యులు ఎండీ అక్బర్ పాషా, భాస్కర్ల రాజు, ఎండి యూసుఫ్, తడక శ్రీకాంత్, గండి సుమన్, గండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని సీపీ ఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ అన్నా రు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలో స్థానిక భగత్ సింగ్ కాలనీ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని కోరారు.భారత రాజ్యాంగాన్ని కాదని మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొన సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాత రాజు సతీష్, కోరిమి సుగుణ,నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్,తాళ్ల పోశం, రవి, తిరుపతి, యాకుబ్, గోలి లావణ్య వనిత, రజిత, స్వరూప, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తములకు ప్రశంస పత్రాలు

అవార్డులు అందజేసిన మంత్రి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలో వివిధ రంగాల్లో తనదైన శైలిలో ఉత్తమ సేవలు అందించిన గాను, స్థానిక డిప్యూటీ తహసీల్దార్ జే సురేష్ బాబు, ఎంపీఓ జాల శ్రీధర్‌రావు, మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ కుమార్‌కు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క, కలెక్టర్ టిఎస్ దివాకర్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి పురస్కారాలు అందజేశారు. అంతేకాకుండా కొడిశల క్రీడల ఉపాధ్యాయులు (పీడీ) ఫిజికల్ డైరెక్టర్ యాలం ఆదినారాయణకు కూడా ఉత్తమ అధికారికి అవార్డు అందజేశారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉద్యోగులకు ప్రభుత్వం గుర్తించి మంత్రి చేతుల మీదుగా అవార్డు అందించినందుకు మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజలు ప్రశంసించారు.









గొల్లబుద్ధారం పాఠశాలకు ప్రథమ బహుమతి

ప్రత్యేక ఆకర్షణగా పోతరాజుల కళా ప్రదర్శన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గణతంత్ర దినోత్సవ వేడుకలో నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శనలకు గొల్లబుద్ధారం ప్రభుత్వ పాఠశాలకు ప్రథమ బహుమతి లభించింది. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృ తి కార్యక్రమంలో ఐదు ప్రభుత్వ, ఐదు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నాయి. వీటిలో మొదటి స్థానాన్ని జెడ్పిహెచ్ఎస్ గొల్ల బుద్ధారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్‌రెడ్డి, డాన్స్ మాస్టర్ రాజేష్ కుమార్ రూపొందించిన బోనాల పండుగ, సంస్కృతీ కార్యక్రమంలో బోనాల జాతర ఎల్లమ్మ పోతరాజుల కళా ప్రదర్శన పలువురిని ఆకర్షించి మంత్రముగ్ధుల్ని చేసింది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పి కిరణ్‌ఖరే సతీమణి వారిని అభినందించారు. నృత్య ప్రదర్శన ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్‌రెడ్డి, వారి ఉపాధ్యాయ బృందాన్ని అధికారులు ప్రశంసాపత్రం మెమొంటోతో సత్కరించారు.

ఉత్తమ జిల్లా అధికారిగా...

జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి శీలం శ్రీనివాస్ ఉత్తమ జిల్లా అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆది వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 76వ గణతంత్ర వేడుకలలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పి కిరణ్ ఖరే ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. శీలం శ్రీనివాస్ మాట్లా డుతూ ఈ ప్రశంసాపత్రాన్ని తన తల్లికి అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

ఇంకిషాప్ అలీకి ఉత్తమ అవార్డు

ఐదు సార్లు అవార్డుకు ఎంపిక

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఇంకిషాప్ అలీ ఆదివారం ఉత్తమ అవార్డును అందుకున్నాడు. ఐదు సార్లు ఉత్తమ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపాడు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి చేతులు మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

జిల్లాస్థాయి ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలానికి చెందిన వివిధశాఖల అధికారులకు జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఎస్పీ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఇందులో ఇరిగేషన్‌శాఖ మహాదేవపూర్ సబ్ డివిజన్ అన్నారం బ్యారేజ్ ఈఈ యాదగిరి, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్, పలిమెల ఎస్సై రమేష్, అటవీశాఖ సెక్షన్ అధికారి ఆనంద్, రాపెల్లికోట గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రసాద్, పోలిస్ శాఖకు చెందిన తిరుపతి, పలుగుల అంగన్వాడి టీచర్ ఉమామహేశ్వరి, ఇరిగేషన్ మహాదేవ సబ్ డివిజనల్ చెందిన డీఈలు, తదితరులు ఉన్నారు.

హోంగార్డ్ ఆఫీసర్ ఎర్రం కిరణ్‌కు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న హెూంగార్డ్ ఆఫీసర్ ఎర్రం కిరణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండావిష్కరణ కార్య క్రమం నిర్వహించారు. సీఐ రామ చంద్రరావు జాతీయ జెండా ఎగరవే యడం జరిగింది. టీజీఎస్పీ గార్డ్స్ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ సిబ్బందితో పాటు టీజిఎస్‌పీ ఆర్ఐ, ఆర్ఎస్ఐ, టీజీఎస్పీ సిబ్బంది కూడా పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. అలాగే మహాదేవపూర్ సీఐ, ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు.

తుడుందెబ్బ ఆర్థికసాయం

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలం గంగారం గ్రామానికి చెందిన తుడుందెబ్బ మండల నాయకులు తాటి సురేష్ తండ్రి నరసయ్య ఇటీవల మృతిచెందాడు. వారి దశదినకర్మకు తుడుందెబ్బ నాయకులు హాజరై 75 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం అందించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, యాలం విక్రమ్, తాటి నరేష్, వెంకటేష్, పాయం కళ్యాణ్, తిరుపతి, నాలి రాజారాం, ఇర్ప జగన్, మూతి రామారావు, గొప్ప స్వామి, వెలిగొండ కృష్ణ, సుదర్శన్, తాటి మహేష్, వట్టం లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు గౌరబోయిన బిక్షపతి, రామస్వామి రమేష్, వజ్జ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
సోమవారం జనవరి 27, 2025

బాధిత కుటుంబాలకు శీను బాబు పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని నీలంపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి నిలేశ్ కూ తురు అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శ్రీపాద ట్రస్టు చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. బూరుగూడెం గ్రామంలో మట్టి సృజన, పెద్దల ముత్తక్క, సర్వాయి పేట గ్రామానికి చెందిన అకుదరి ప్రశాంత్, పలిమెల లో అలుగం సత్యం అల్లుడు మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సర్వాయిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు బోర్కారి నారా యణ అనారోగ్యంతో బాధపడుతుంగా పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ కంపెనీ అధ్యక్షులు కోట రాజబాబు, పలిమెల అధ్యక్షులు గుండెబోయిన చిన్నాన్న, మండల యువత అధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి రామ్మోహన్‌రావు, మహదేవపూర్ మండల యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఎంపీటీసీ సుధాకర్ పాల్గొన్నారు.

రెండేండ్లుగా నిర్వాసితుల నిరీక్షణ ?

- అందని ఆర్అండ్ఆర్ ప్యాకేజి ప్లాట్లు
- పట్టించుకోని జెన్కో రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందక భూ నిర్వాసితులు రెండేళ్లుగా నిరీక్షణకు గురిపుతూ ఇబ్బందులు పడుతున్నారు. జెన్కో, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. తమ ప్రాంత అభివ ద్ధి కోసం ఇళ్లు, జాగలను వదిలి దిక్కు లేని వారిలాగా సొంత ఊళ్లోనే పరాయివారుగా నివసించాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల బ్లాకు-1 ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా తాడిచర్ల గ్రామం ఎస్సీకాలనీలో 50 పైచిలుకు, కాపురం గ్రామంలో 136 ఇండ్లను జెన్కో సేకరించింది. సేకరించిన ఇళ్లకు పరిహారం సైతం చెల్లించారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో కేటాయింపులో భాగంగా తాడిచర్ల గ్రామం ఎస్సీకాలనీలో 69మంది, కాపురం గ్రామంలో 202మంది లబ్ధిదారులను గుర్తించారు. వీరిలో కొందరికి పరిహారంతో పాటు ప్లాట్లను కేటాయించారు. మరికొంత మందికి మాత్రం పరిహారం అందజేసి ప్లాట్లు కేటాయించలేదు.

భూమి కన్నా.. పరిహారం మిన్న..

ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో పెండింగ్ ఉన్న 137మంది తమకు నివాస స్థలాలకు బదులు అంతమేర పరిహారం నగదు రూపంలో చెల్లించాలని కోరుతున్నారు. ఇప్పటికే చా లామంది నిర్వాసితులు ఆర్అండ్ఆర్ ద్వారా వచ్చిన డబ్బు లతో వివిధ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసుకు న్నారు. స్థిర నివాసం ఏర్పరుచుకునేందుకు సిద్ధమయ్యారు. గతంలో సైతం తమకు ఇళ్ల స్థలాలకు బదులు పరిహారం చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని గతంలో ఆర్డీఓకు వినతిపత్రాలు ఇచ్చిన సందరాేు ఉన్నాయి. తమ సమ స్యలు దృష్టిలో ఉంచుకుని నగదు రూపంలో ఓ పరిహారం అందేలా చూడాలని నిర్వాసితులు కోరుతున్నారు.

134మందికే నివాస స్థలాలు..

తాడిచర్ల బ్లాక్-1లో మొత్తం 271మందిని లబ్దిదారులుగా గుర్తించారు. ఇందులో తాడిచర్ల ఎస్సీ కాలనీలో 69మంది, కాపురంలో 202మందిని పీడీఎఫ్ లబ్దిదారులు ఉన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ కాలనీవాసులకు 69మందికి, కాపు రంలోని 65మందికి మొత్తం 134మందికి మాత్రమే రెండు విడుతలగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇంకా కాపురం గ్రామంలోని 137 మందికి ఇళ్ల స్థలాలను కేటాయించాల్సి ఉండగా పెండింగ్లోనే ఉన్నాయి. రెండేళ్లుగా స్థలాలను కేటాయించాలని నిర్వాసితులు కోరినా పలు కారణాలతో నెట్టుకుంటూ వస్తున్నారు. తాడిచర్ల చుట్టుపక్కల ఈ ప్యాకేజీకి అవసరమైన భూమి అందుబాటులో లేక పోవడంతోనే ఇబ్బంది ఎదురవుతుందని సదరు అధికారులు పేర్కొంటున్నారు. గతంలో 8ఎకరాలకు పైగా ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి నిర్వాసితులకు ప్లాట్లు ఇవ్వాలని చూసినా అది కార్యరూపం దాల్చలేదు.



పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది

నవతెలంగాణ-రేగొండ

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరబోతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం రేగొండ ఉమ్మడి మండలంలోని లింగాల, రామగుండలపల్లిలో ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని అన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు , కొత్త రేషన్ కార్డులను మంజూరు పత్రాలను అర్హులకు పంపిణీ చేశారు. అధికారులు అర్హులను నిష్పక్షపాతంగా గుర్తించాలని సూచించారు. ఆర్డీవో రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లివిజన్‌రావు, తాహసీల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ సునీల్, ఏవో వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, కొలెపాక సాంబయ్య, పట్టెం శంకర్, దుగ్యాల రాజేశ్వరరావు, మేకల బిక్షపతి, నడిపెల్లి వెంకట్రావు, కోయిల క్రాంతి, లెంకలపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మల్హర్ రావు

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అందించే నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని నాచారం గ్రామంలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల ప్రత్యేక అధికారి అవినాష్, ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం నాచారం గ్రామాన్ని ప్రత్యేక పైలెట్ కింద తీసుకుందన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల ఎంపికైన లబ్ధిదారులకు ప్రొజిటింగ్ కాపీలు అందించామన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని, జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీజ,మాజీ ఎంపిపిలు చింతలపల్లి మలహల్ రావు,ఇస్నపు రవి,ఆర్ఎస్ డబ్ల్యూ ఏఈ హరిత, కార్యదర్శి ప్రవీణ్, మాజీ సర్పంచ్ గుగులోతు జగన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మావురపు వెంకన్న, కన్నూరి రవి,బందారి చిన్న ముత్తయ్య, గాజు శ్రీనివాస్ యాదవ్, కన్నూరి అశోక్, తుటి దేవేందర్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి ఎలికేశ్వరం గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం అధికారులు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని అర్హులకు మంజూరైన నాలుగు పథకాల పత్రాలు పంపిణీ చేశారు. ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతయ్య, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, అగ్రికల్చర్ ఏవో సుప్రజ జ్యోతి, ఏపీఓ రమేష్, గ్రామ కార్యదర్శి గాయత్రి మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాధారం గ్రామంలో...

మహా ముత్తారం మండలం, మాదారం గ్రామంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేదలను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పథకాల జాబితాలో పేరు లేని అర్హులైన లబ్ధిదారులను తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు మండల పార్టీ పక్కల సడవలి, పిసిసి మెంబర్ బెల్లంకొండ మాజీ జెడ్పిటిసి లింగమల్ల శారద దుర్గయ్య, మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్, జాటోత్ వంశి రాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యార్థికి ప్రెస్ మిత్రుల బహుమానం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి ఆదర్శ విద్యా సంస్థలలో ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.10వేల బహుమానాన్ని కాటారం ప్రెస్ మిత్రులు అందజేయనున్నట్లు ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమాల్లో ఈ నిర్ణయం వారు తీసుకున్నారు.

వికలాంగుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే..

- మంత్రి ధనసరి సీతక్క



నవతెలంగాణ- ములుగు

వికలాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకే సహాయ ఉపకరణాల పంపిణీ అని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్‌లో జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష్ అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను స్వీక రించి అర్హులను ఎంపిక చేసినట్టు చెప్పారు. అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందన్నారు. వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. వారికి ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు, చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందు ఉంచేలా కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణా రాష్ట్రం లోనే మొదటిసారిగా ములుగు జిల్లాలో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో అవకాశంరాని దివ్యాంగుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిర్వహించి, వారికి సహాయ ఉపకరణాలు అందిస్తామని అన్నారు. అలింకో సంస్థ ప్రతినిధి శివసాయి మాట్లాడుతూ మా సంస్థ తరపున దివ్యాంగులకు ఎన్నో ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి వివిధ సహాయ ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. ముందుగా సభాధ్యక్షత వహించిన జిల్లా సంక్షేమాధికారిని శిరీష మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఒండు నెలల క్రితం జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకున్నామని అన్నారు. అర్హులైన 467మంది లబ్దిదారులను గుర్తించి వారికి రూ.63 లక్షల విలువైన 857 పరికరాలను మంజూరీ చేశామని అన్నారు. ములుగు గిరిజన భవన్ లో ములుగు, వెంకటాపూర్, కొత్తగూడ మండలాలకు చెందిన లబ్దిదారులకు నేడు సహాయ ఉపకరణాలను అందించనున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 155 మంది లబ్ది దారులకు గాను 25 లక్షల రూపాయల విలువచేసే 322 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, డీఎస్పీ రవీందర్, అలింకో సంస్థ ప్రతినిధులు సాయికుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదు

- కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు



నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ములుగు పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ములుగు పట్టణానికి చెందిన కొందరు బీఆర్ఎస్. నాయకులు పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. దమ్ముంటే చర్చకు రావాలని, ములుగు పట్టణ కేంద్రంలో గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎన్ని రెండు పడకల గదుల ఇండ్లను ఇచ్చింది, అదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయనేది లెక్క తేలుద్దామని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ ఇచ్చిన ఇండ్లను మేము ఓట్లు అడగమని, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మా ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారిని ఓట్లు అడగకండని అన్నాడు. మీ దొరల ఘడిలు పగలగొట్టి ప్రజపాలనను తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్రానికి మొట్ట మొదటి సిఎం దళితుడని చెప్పి మోసం చేసినపుడు మీ నోర్లు మూగబోయాయనని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకుల వైఖరిని మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్‌కుమార్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మాదారపు రాజు, మైదం బాబురావు, మాజీ ఎంపీటీసీ లావుడ్య రమేష్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ఉపాధ్యక్షులు బోడ సతీష్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ కార్యదర్శి ఓరుగంటి కృష్ణ, బీసీ సెల్ జిల్లా నాయకులు గందే రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్... చేతగాని ప్రజా ప్రభుత్వం...

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్



నవతెలంగాణ-టేకుమట్ల

కాంగ్రెస్... చేతగాని ప్రజా ప్రభుత్వం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ విమర్శించారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభలలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీపై వస్తున్న వ్యతిరేకత చూసి కాంగ్రెస్ నేతలు పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. మీకు దమ్ముంటే గ్రామాల్లో తిరగబడుతున్న జనాలకు సమాధానం చెప్పాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ దుష్ట పాలనకు పరిష్కారం బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు ఇప్పటి తెలంగాణ నిర్మాణం అన్నారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్నా పాలన చేతనకాక ప్రతిపక్ష పార్టీల మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు పసిగడుతున్నారని, తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజల తరపున ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై కేసులు, హైడ్రా పేరుతో కూల్చివేతలు, పేర్ల మార్పులతో వేల కోట్ల రూపాయలు వృథా చేయడం ఘరాణా మోసం అని ఆరోపించారు.

ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...



నవతెలంగాణ -తాడ్వాయి

మండలవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశభక్తి గీతాలు జాతీయ స్ఫూర్తిని కలిగించాయి. ప్రతి వ్యక్తిలో జాతీయ భావం ఉప్పొంగింది. ఆదివారం తాడ్వాయి మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా గణతంత్ర వేడుకల్లో పాల్గొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో, కళాశాలలో, 18 గ్రామపంచాయతీలో జెండా ఆవిష్కరణ ఉత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమన వాని, పీఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రేగ కేశవరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అవిలయ్య, తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం రేవతి, మేడారం ఇంగ్లీష్ మీడియంలో హెచ్ఎం సాయిబాబా, ఊరటం పాఠశాలలో కల్తి శ్రీనివాస్, కాటాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో హెచ్ఎం బాణాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దేవేందర్ ఆధ్వర్యంలో, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జండా ఎగరవేసి వందన సమర్పించారు. రిపబ్లిక్ డే సందర్భంగా పాటల పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమనవాని, ఎంపీఓ శ్రీధర్‌బాబు, ఎంఈవో రేగ కేశవరావు, పులి సంపత్ గౌడ్, వ్యవసాయశాఖ అధికారి నల్లల శ్రీధర్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ సిటిజన్స్, విద్యార్థిని విద్యార్థులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా సంక్షేమ పథకాల ప్రారంభం

- అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ,
- జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్

నవతెలంగాణ -తాడ్వాయి

గణతంత్ర దినోత్సవం వేళ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామపంచాయతీలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవరాజ్ స్థానిక అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లు 121 మందికి, కొత్త రేషన్ కార్డులు 27 మందికి, రైతు భరోసా 125 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఐదుగురికి, ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. కాగా రేషన్ కార్డులో లిస్టులో మంకిడి అఖిల్ కుమార్ కు వచ్చింది, కానీ రేషన్ కార్డు మాత్రం ఇవ్వలేదు. దీన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సరిచేసి రేపు అందిస్తామని తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. స్థానిక డిప్యూటీ తాసిల్దార్ జే సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, ఎంపిఓ జాల శ్రీధర్‌రావు, ఏపీవో (ఈజీఎస్) అనిల్, ఎంఈఓ రేగ కేశవరావు, ఎంఆర్ఐ దేగల సాంబయ్య, రాజు, పంచాయతీ కార్యదర్శి ఈసం శారద, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, అంకంపల్లి గ్రామపంచాయతీ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు అందేజేత



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆదివారం ప్రజా పాలన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సంబంధిత పత్రాలు అందజేశారు.

ముక్తివనం పార్కును టీజీ సీసీఎఫ్ సందర్శన



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని ముక్తివనం పార్కును రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా డి ఎఫ్ఓ ఎం నవీన్‌రెడ్డితో కలిసి ఆదివారం సందర్శించి పరిశీలించారు. అడవిలో మొక్కను నాటి అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అటవీశాఖ అధికారి అతిథి గృహాన్ని సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి, కాళేశ్వరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం ఆనంద్, సూరారం సెక్షన్ ఆఫీసర్ అరుణ్ ముక్తివనం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తిరుపతి అన్నారం సెక్షన్ ఆఫీసర్ సుమ, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో మెటీరియల్స్ పంపిణీ



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఆదివారం వరంగల్ జిల్లా స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మెటీరియల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఎస్సై సుధాకర్, పాఠశాల యాజమాన్యం ప్రవీన్, స్వామి, వరంగల్ జిల్లా స్వేరో స్టూడెంట్ నాయకులు అంబాల చింటు అంబాల పవన్ కళ్యాణ్ హాజరై స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మదం కొమురయ్య, బండ రఘు, జోన్నల శంకర్, అం బాల కుమార్, కొమ్రజి కుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలకు ఆర్థిక చేయూత



నవతెలంగాణ-మల్హర్‌రావు

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్లారం గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు పలువురు ఆర్థికంగా చేయుతనిచ్చారు. బాల సంకుల లక్ష్మీనర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఉదయ్ భాస్కర్ రావు, సుచరిత నడుపుతున్న నిత్య సేవా సంఘం హైదరాబాద్ సంస్థ' పాఠశాల అభివృద్ధికి రూ.30వేలు విరాళం ఇచ్చారు. 6వతరగతి నుంచీ 9వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహంగా 2023-24లో అత్యున్నత మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.2,500 చొప్పున నలుగురు విద్యార్థులకు రూ.10వేలు, అన్ని తరగతులకు కలిపి మొత్తం రూ.40వేలు అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహరావు తనవంతుగా పాఠ శాలలో సైన్స్ ల్యాబ్, ఫర్నిచర్ కొనుగోలు కోసం రూ.20వేలు విరాళంగా అందజే శారు. 2023-24 విద్యా సంవత్సరం 10వతరగతిలో అత్యున్నత ప్రతిభ కనబ రిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.2వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరి రూ.వెయ్యి చొప్పున రూ.4 వేలు ఇదే గ్రామానికి చెందిన మెచినేని ఆగమరావు అందజేశారు. ఇందుకు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ టీసీ గొనె శ్రీనివాసరావు, లింగన్నపేట శ్రీదర్,శివయ్య,నెరేడుకొమ్మ రాజేశ్వర్ రావు, కోట లింగయ్య అవిరినేని పురుషోత్తం, రాజు నాయక్, శ్రీనాత్ పాల్గొన్నారు.

చాలీచాలని పెన్షన్లతో జీవితం దుర్భరం

- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సమ్మయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

తెలంగాణ తలమానికం సింగరేణి సంస్థ అభివృద్ధి బాటలో పయనిస్తూ, లాభాలు గడిస్తుంటే సింగరేణి విశ్రాంత ఉద్యోగులు చాలీచాలని పెన్షన్లతో దుర్భర జీవితం గడుపుతున్నారని విశ్రాంత ఉద్యోగుల సంఘం భూపాల పల్లి ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీలో సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆయ న మాట్లాడారు. కార్మికులకు 1998లో అమలు చేసిన పెన్షన్ ప్రతి మూడు సం వత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాల్సి ఉందన్నారు. 26 సంవత్సరాల నుండి ఇం తవరకు రివైజ్ చేయడం లేదన్నారు. డీఏతో కూడిన పెన్షన్ 50శాతం పెంచాలని, సింగరేణి కార్మికులకు ఇచ్చిన సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డును రూ.8లక్షల నుండి రూ.25లక్షలకు పెంచాలని కోరారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో విశ్రాంత కార్మికుడు ఇన్ పేషెంట్‌గా అడ్మిట్ అయితే సిపిఆర్ఎంఎస్ కార్డు నుండి డబ్బులు మినహాయించరాదని అన్నారు. 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన కొంతమంది కార్మికులకు పెన్షన్ రివైజ్ చేసి ఏరియర్స్‌తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధ న కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి, బొట్ల స్వామి, సెక్రెటరీ కొం డపాక సాంబయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గాజర్ల కొమురయ్య, బందెల భూమయ్య, మారేపల్లి రామస్వామి, గాలి మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తోట రాజయ్య, సిహెచ్. భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి మా ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఎలాంటి ఆపద రానీయమని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కోమటిపల్లి పాతతండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను ఆదివారం పాత తండాలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. వాటితో పాటు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, డీటీ ఆకుల రవి, ఎంపీవో హరిప్రసాద్, ఏఈ మహేందర్, గ్రామ ప్రత్యేక అధికారిని జ్యోతి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు, గ్రామ కార్యదర్శి అశోక్, ఏఈఓ భాస్కర్, అధికారులు, పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం..

ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు మండలంలోని ఖానాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి హాజరై పథకాలను లబ్ధిదారులకు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, ఎపీవో మధు, ఏవో భాస్కర్, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

ఎమ్మెల్యే కోరం కనకయ్య



నవతెలంగాణ-గార్ల:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసి వారిని అభివృద్ధి దిశగా నడిపిస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్టు క్రింద మండలంలోని బీఆర్ఎన్ తండా గ్రామ పంచాయతీలో ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహశీల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, ఎవో కె.రామారావు, డీటీ సుధాకర్ నాయక్, సృజన్ స్వరూప్, ఎఈ రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ మండల నాయకులు బానోత్ రవి, మాజీ సర్పంచ్‌లు బానోతు ప్రవలిక, జాటోతు రమేష్, కార్యకర్తలు, లబ్దిదారులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన చట్టం ఉపసంహరించుకోవాలి

మానుకోటలో ద్విచక్ర వాహన ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన వ్యవసాయ మార్కెటింగ్ ప్రతిపాద జాతీయ విధాన చట్టం ఉపసంహరించుకోవాలని రైతు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు ఆదివారం మానుకోట స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి సంయుక్త మోర్చా ఎస్‌కేఎం ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ జాతీయ విధాన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని నిరసనగా బైక్ ర్యాలీని నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్‌లో ప్రారంభమైన ద్విచక్ర వాహన ర్యాలీ నర్సంపేట బైపాస్, ఆర్టీసీ బస్టాండ్, మదర్ తెరిసా సెంటర్, నెహ్రూ చౌరస్తా మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసనగా సభను కొనసాగించారు. ఈకార్యక్రమంలో: సంయుక్త కిసాన్ మోర్చా మహబూబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ కన్వీనర్ గుజ్జు దేవేందర్, అధ్యక్ష వర్గంగా నందగిరి వెంకటేశ్వర్లు, ముంజంపల్లి వీరన్న, నల్లపు సుధాకర్, కనుమంత రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐపీకేయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొబ్బల యాకూబ్‌రెడ్డి, ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పర్వాత కోటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమారికుంట్ల నాగన్న, టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యనారాయణ, బండారి ఐలయ్య, ఉమగాని సత్యం, ఏలూరి వీరభద్రం, దొడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

మాంసం విక్రయాలు..!

కమిషనర్ ఆదేశాలు బే ఖాతర్..



నవతెలంగాణ-తొర్రూరు

రిపబ్లిక్ డే రోజున తొర్రూరు పట్టణంలో మాంసం విక్రయాలు నిర్వహించారు. రిపబ్లిక్ డే రోజున మాంసం విక్రయాలు జరుపకూడదని ముందు రోజే మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అయినా ఆదేశాలను పక్కనపెట్టి విక్రయాలు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే లైసెన్స్‌లు లేకుండా నిర్వహిస్తున్న మాంసం విక్రయ దుకాణాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెద్దవంగర:

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆదివారం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పోచారం గ్రామంలో నిర్వహించిన సభలో ఆయన తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఏవో గుగులోతు స్వామినాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి శేషవల్లి, ఇన్‌ఛార్జ్ ఏపీవో యాకయ్య, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, ఏఈవోలు యశస్వినీ, విశ్వశాంతి రవి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు బానోతు గోపాల్ నాయక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతుల ప్రధానం

సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-బయ్యారం:

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగాపురం యూపీఎస్ పాఠశాల యందు జి.రామారావు, పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు.. ఈ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల యందు సొసైటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ, మాజీ గ్రామ సర్పంచ్, గ్రామ సమైక్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో బహుమతుల దాత సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో మండ నాగరాజు, జగ్గుతండా, మాజీ సర్పంచ్ బోడ రమేష్, మూడు వీరన్న, బానోతు నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు లింగ్యా, రాంబాబు, రమేష్, లక్ష్మీనారాయణ, కుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బుజ్జి, విద్యార్థినివిద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. గణతంత్ర దినోత్సవ వేడుకలు..









మహబూబాబాద్:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వాడవాడ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ జండా ఆవిష్కరణ చేసి వందన సమర్పణ గావించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయంలో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మున్నూరురు కాపు సంఘం కార్యాలయంలో పిట్టల రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా టిఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ జెండా ఆవిష్కరించారు.

తొర్రూరు:

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం తొర్రూరులో ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకాలు ఎగురవేసి మహనీయులను స్మరించుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు జాతీయ జెండా ఎగురవేశారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి మట్టా సరిత, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్డివక్ష కార్యాలయంలో ఆర్డీవో గణేష్, తహసీల్దార్‌కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్, లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షుడు నవీన్ కుమార్, స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు మచ్చ సురేష్, కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు వెంపటి రమేష్, పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

బయ్యారం:

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి, స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ రవికుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రాంజీనాయక్, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజర్ సువర్చల జండాలు ఆవిష్కరణ చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, గ్రామ పంచాయతీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో..

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాలలో భారత గణతంత్రవ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భిక్షం, ధనుంజయ్, లక్ష్మీనారాయణ, రామేశ్వర్‌రావు, దస్తగిరి, రవీందర్, వి.శ్రీనివాస్, సుధాకర్, కొలిపాక శ్రీనివాస్, బి.లక్ష్మయ్య, శోభకుమారి, నసీమా, విజయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న గూడూరు:

మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఊరు వాడ త్రివర్ణ శోభను సంతరించుకున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామారావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కార్యదర్శి నగేష్, కిరణ్, సీనియర్ నాయకులు బిక్కు, చాట్ల రామచంద్రు, మధ్యల రమేష్, గ్రామ అధ్యక్షులు రమేష్, శ్రీను, మైనార్టీ నాయకులు జహంగీర్, అధికారులు తిరుమలరావు, ఆదిబాబు, వెంకన్న, వీరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, రక్షకభట నిలయంలో ఎస్‌కే.రియాజ్‌పాషా, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో మంగమ్మ, ఇంజనీరింగ్ కార్యాల యంలో డీఈ వాసు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో సృజన్ స్వరూప్, సబ్ స్టేషన్‌లో ఏఈ మహేందర్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ సురేష్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రామారావు, ఈవేడుకలలో ప్రభుత్వ అధికారులు డిప్యూటి తహశీల్దార్, ఎఎస్సై రవీందర్, సీఈవో వెంకటేశ్వర్లు, నందిలాల్, వీరన్న, హిమబిందు, రాజ్‌కుమార్‌జాదవ్, హన్మంతరావు, జోగయ్య, ఉషారాణి, మాజీ ఎంపీపీ ఎం.వెంకట్‌లాల్, రాజకీయ పార్టీల నాయకులు డి.రామారావు, జి.మురళీతారక్, బి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఇనుగుర్తి:

మండల పరిధిలోని గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో, సచివాలయాలు, వివిధ పార్టీల నేతలు, కుల సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులు, యువకులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి యూత్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని యాదవ బజార్ కూడలిలో శ్రీమల్లికార్జున స్వామి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్రివర్ణ పతాకాన్ని కాంగ్రెస్ యూత్ నాయకుడు గట్టిగొర్ల సందీప్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువసేన యూత్ ఆధ్వర్యంలో

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువసేన యూత్ అధ్యక్షుడు ఉప్పు నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. జరిగింది. ఈసందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యువసేన యూత్ ఉపాధ్యక్షుడు మలిశెట్టి మహేష్, కార్యదర్శి మేకల శ్రీకాంత్, యూత్ సభ్యులు చీకటి స్టాలిన్, బొల్లు సంపత్, మార్క నరేష్, మైదం యాకన్న, రాజు, నరసింహ, శ్రీను, నాగేష్, నాగార్జున, శేఖర్, రాకేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గూడూరు:

గూడూరు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి, డివిజనల్ అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ డివిజన్ అధికారి వి.చంద్రశేఖర్‌రావు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బిక్షపతి, పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయంలో డీఈ రాజ్‌కుమార్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఇన్‌ఛార్జ్ ఎంఈఓ రవికుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అబ్దుల్ మాలిక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పరశురాములు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో సూపరింటెండెంట్ వీరన్న, ఐదు పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమున, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలలో జెండాలను ఆవిష్కరించారు. వైద్య శాఖలో ఉత్తమ సేవలందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలను అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలో డిప్యూటీ తహసీల్దార్‌కోమల, అటవీశాఖ అధికారి బి.సురేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మరిపెడ:

మరిపెడ మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయాన్నే జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.సైదులు, స్పెషల్ అధికారి కిరణ్, మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.నరేష్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో వీరాసింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరిరెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఎల్లమ్మ, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ పావని, పలు కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

నెల్లికుదురు:

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 76 వ రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎం.వెంకటేష్, ఉపాధ్యాయులు సాయిప్రసాద్, అశోక్ కుమార్, యాకయ్య, అనిల్‌కుమార్, సంపత్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు జెల్ల సోమయ్య, తాళ్ల సతీష్, మాదగాని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుమాధవ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కిరణ్, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రమణాచారి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్, ఆయా గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



సామాజిక ఆరోగ్య కేంద్రంలో మారని వైద్యుల తీరు..!

సమయపాలన పాటించని వైద్యులు !

పర్యవేక్షణ లోపం..

మందు తాగిన వ్యక్తికి పేషెంట్ కేర్..

నర్సుతో వైద్య సేవలు

నవతెలంగాణ-గూడూరు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే పలువురు వైద్యులు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ధోరణిగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆదివారం మాచర్ల గ్రామానికి చెందిన తుర్రం సునీల్ పురుగుల మందు సేవించగా 3.30 సమయంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం నిమిత్తం తరలించారు. కాని ఆసమయంలో విధుల్లో ఉండవలసిన డాక్టర్ లేకపోవడంతో పేషెంట్ కేర్, నర్సు, సిబ్బంది సహకారంతోనే సునీల్‌కు వైద్య సేవలు ప్రారంభించారు. విధుల్లో ఉండవలసిన వైద్యులు ఆలస్యంగా సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంపై సునీల్ బంధువులు వైద్య సిబ్బందిని నిలదీశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో కొందరు వైద్యుల తీరుపై పలు ఆరోపణలు ఉన్నాయి. శనివారం విధుల్లో ఉన్న వైద్యురాలు విధుల్లో ఉన్న ఎఎన్ఎంపై చేయిచేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఇలా వరుస సంఘటనలు జరుగుతుండడంతో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షణ చేయవలసిన అధికారులు , వైద్యులు సమయపాలన పాటించలేదని బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఏజెన్సీలో మండలాలైన కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల ప్రజలకు సేవలందించవలసిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తీరుపై ఏజెన్సీ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు విధులకు హాజరైన వైద్య సిబ్బంది, వైద్యులు కూడా సమయపాలన పాటించకుండా గంటల తరబడి ఆలస్యంగా విధులకు వస్తున్నారని, కొందరు వైద్యులు వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చి సంతకాలు పెట్టుకొని వెళ్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదు,. క్షేత్రస్థాయిలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది కూడా నిర్లక్ష్య ధోరణిగా వివరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ దృష్టి కేంద్రీకరించి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాడి తప్పిన సమయపాలనను సరిదిద్దాలని మండల ప్రజలు కోరుతున్నారు

ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రధానం..

పురస్కారం అందుకున్న ఎస్సై బొలగాని సతీష్



నవతెలంగాణ-మరిపెడ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం విధుల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆదివారం ఉత్తమ సేవా పురస్కారాలు అందించింది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ ప్రశంసా పత్రం అందుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బొలగాని సతీష్‌కు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార్‌సింగ్‌లు ప్రశంసా పత్రం, అవార్డును అందజేశారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక పాలకవర్గ కాల పరిమితి ముగియడంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం మునిసి పాలిటీ కార్యాలయాల్లో ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందని, అందులో భాగంగానే మరిపెడ మునిసిపాలిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొటో కాల్ ఉల్లంఘించారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునిసిపల్ పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి అధికారికంగా స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించారన్నారు. అయితే ప్రొటో కాల్ ప్రకారం అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యే సమయంలో మాజీ ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరవటం, ప్రొటో కాల్ ఉల్లంఘిస్తూ ఎలాంటి పదవీ లేకుండా స్టేజీపై కూర్చొని ప్రసంగించటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పూర్తిగా పాలకవర్గం, అధికారుల వైఫల్యం వల్లే ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్.తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు, పట్టణ నాయకులు వీసారపు శ్రీపాల్‌రెడ్డి, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, ఖలీల్, ఖాదర్, గంధసిరి భిక్షపతి, ఉపేందర్, యాకూబ్, కొండం దశరథ, కుడితి నర్సింహారెడ్డి, గుండగాని వెంకన్న, యాకుబ్, షాజీద్, అఫ్సర్, సత్తార్ పాషా, యాకుబ్ జానీ, బానోత్ నరేష్, మంగీలాల్, బుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నాసర్ల వీరన్నకు నాయకుల పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం:

ఇటీవల కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయి నష్టపోయిన నాసర్ల వీరన్నను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు బొల్లి వెంకటకృష్ణ పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల యువ నాయకులు తునికిపాటి నాగేందర్, సోమిరెడ్డి, మల్లయ్య, సైదులు, కాసం లోకేష్, యెలుగేటి సునీల్, గజ్జి సాయి, సలేంద్ర నాగేష్, గుర్రం సాయి, కంద్రాతి యాకేష్, చల్లా రమేష్, వాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం నూతన కార్య వర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ నూతన కార్య వర్గాన్ని ఆదివారం స్థానిక బ్యాంక్‌కాలనీలోని కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సంకె పల్లి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల లక్ష్మీకాంతా రావు, కోశాధికారి బొడ్డుపల్లి పాపయ్య, పాధ్యక్షులు సంకేపల్లి కీర్తనరెడ్డి, చాగంటి కిషన్, గంటా దామోదర్‌రెడ్డి, ఎండీ.అజీజ్ ఖాన్, కార్య నిర్వహణ కార్య దర్శి నీలం వెంకటేశ్వర్లు, శ్రీపాద సంతోష్, సహాయ కార్యదర్శి అమర్‌నాథ్, ఎస్‌కే.రంజాన్, గణేష్, ప్రచార కార్యదర్శులుగా మంద వీరస్వామి, సంజీవ రెడ్డి, శ్రీదేవి, సంపత్, మహిళా విభాగం అధ్యక్షురాలు తేలుకుంట్ల సునీత, ప్రధాన కార్యదర్శి గొలుగోపు కవిత, అసోసియేట్ అధ్యక్షులు డి.వెంకటరెడ్డిలు ఎన్నికయ్యారు. వీరు రెండు సంవత్సరాలు పదవీకాలంలో ఉంటారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ఆర్టీసీ కరీంనగర్ ఈడీ



నవతెలంగాణ-తొర్రూరు

ప్రయాణికులకు ఆర్టీసీ బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు అందే విధంగా కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ ఈడి ఖుస్రోశాఖాన్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. శనివారం రాత్రి తొరూరు బస్టాండ్‌ను తనిఖీ చేశారు. అనంతరం బస్టాండ్‌లో స్టాల్స్, లంచ్ రూము, బస్ ఎంక్వయిరీ రిపోర్టు పరిశీలించారు. బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచిన డీఎంని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎం పద్మావతి, ఎస్‌టీఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ మలేరియా ఉద్యోగికి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయం అర్బన్ మలేరియా విభాగం లో విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ ఖన్నా ను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగ గుర్తించి ప్రశంస పత్రం అందించిన కమిషనర్, వింగ్ అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ప్రశంసా పత్రం అందుకోవడం వల్ల మరింత ఉత్సాహంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తామని అన్నారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని వివిధ శాఖలలో పనిచేసే అధికారులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్తమ అధికారులుగా ఎంపిక చేశారు. ఎం శంకర్ నాయక్ (ఎంపీడీవో), ఎం భారతి (అడిషనల్ గిర్దావరి), ఎస్ వేణు (పిసి), ఎస్ రఘు (పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి), ఎం సరిత (చింత నెక్కొండ పంచాయతీ కార్యదర్శి), ఎండి మోయినుద్దీన్ (అన్నారం పంచాయతీ కార్యదర్శి), కే సదానందం (కొంకపాక పంచాయతీ కార్యదర్శి), ఎండి షబానా (కంప్యూటర్ ఆపరేటర్ ఎంపిడిఓ కార్యాలయంలో), కే శోబన్ (చౌటపెల్లి విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్), పి అపర్ణ (సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్), ఎస్ స్వాతి (ఎస్జిటి, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వారికి మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

అధికారులకు పీఆర్‌టియు డైరీలు అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

పీఆర్‌టియు మండల అధ్యక్షులు భూక్యా రాములు ఆధ్వర్యంలో పలువురు మండల అధికారులు తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎస్సై బి ప్రవీణ్‌కుమార్‌లకు డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు పొనుగోటి అశోక్‌రావు, దీకొండ నరసింహారావు, ఉపాధ్యాయులు మహమ్మద్ మజార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలి



నవతెలంగాణ-గీసుగొండ

స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావి తరాలకు తెలిసేలా చేయాలని బొమ్మల రమేష్ అన్నారు.గీసుకొండ మండలంలోని పలు గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఊకల్ సొసైటీ ప్రాంగణంలో చైర్మన్ బొమ్మల రమేష్, పలు గ్రామాల్లో కార్యదర్శులు ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

శ్రీరామ గణపతి పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో ఆదివారం శ్రీరామ గణపతి పరపతి సంఘం నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా గటిక మహేష్,అధ్యక్షులు గా బాలబోయిన యాకయ్య, ఉపా ధ్యక్షులు గామామిండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గా కుంట సతీష్, కోశాధికారిగా సంకోజు ప్రశాంత్,సంయుక్త కార్యదర్శిగా బొల్లం రాజారాం,ముఖ్య సలహాదారులుగా కుడికాల శ్రీధర్,ధర్నోజు దేవేందర్,దుండి సురేష్,గుగులోత్ కిషన్ నాయక్,ఆడిట్ సభ్యులు మారబోయిన శివ, పేర్ల రాజశేఖర్,పనికర విజేందర్, క్యాషియర్లు గా దబ్బేట విజేందర్,గాడుదుల రఘువరన్, దబ్బేట అనిల్ లు ఎన్నికయ్యారు.

మహారాష్ట్రపై తెలంగాణ దివ్యాంగుల క్రికెట్ టీం విజయం

నవతెలంగాణ-వరంగల్

ఈ నెలలో జరిగిన నేషనల్ వీల్ చైర్ క్రికెట్ దివ్యాంగుల క్రీడల లో మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్రంకు చెందిన దివ్యాంగ క్రికెట్ టీం విజయం సాధించారని నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ అన్నారు. ఎండీ అజీమ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని పుప్పాలగుట్టలో ఆదివారం తెలంగాణ దివ్యాంగ్ వీల్ చైర్ క్రికెట్ టీం వ్యవస్థాపకులు డైరె క్టర్, కెప్టెన్ వరుణ్ జాన్, క్రీడాకారులు మండల అశోక్, శివరాంజి, కోచ్ మధు, అసిస్టెంట్ కోచ్ సందీ పపుల్మీమీ, మేనేజర్ ఇనయ్‌ను నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగులు సంబంధించిన ప్రత్యేక పారా దివ్యాంగుల క్రికెట్ క్రీడలలో తెలంగాణ రాష్ట్రం విజయం సాధించడం రాష్ట్రంలోని దివ్యాంగులందరూ గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడాల రమేష్, వరంగల్ జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, బత్తినీ రాజు, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, రాగి వేణుగోపాల్, బైల గోపి తదితరు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ కాశిబుగ్గ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఆదివారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బిర్రు మహేందర్, కల్లేపల్లి ప్రణయ్ దీప్, తడుగుల విజయ్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30ఏండ్లుగా సామాజిక మానవ ఉద్యమాలతో తెలుగునేలను పునీతం చేశారని అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలు సాధించి, పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మందకష్ణ మాదిగ సేవలను గుర్తించి పద్మశ్రీ అందజేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు కోట రాజు, గంగారపు మల్లన్న, గోలి సుధాకర్, ఇసంపల్లి రాజు, కొవ్వంపెల్లి దేవి ప్రసాద్, గొర్రె ప్రవీణ్, అరుణ్, మహేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని 100మంది గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు టీ షెర్ట్స్ పంపిణీ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ జయంతి, ఎంపీడీ ఫణిచంద్రలు ముఖ్యఅతిథిలుగా హాజరై అందజేశారు. అనంతరం గ్రామ అభివద్ధి కమిటీ గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన విజన్ డాక్యుమెంట్ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను విజన్ డాక్యుమెంట్ చూపించడం సంతోషకరమని తెలిపారు. అనంతరం సామాజిక సేవలో మొదటి కార్యక్రమం టిఫిన్ సెంటర్ నడుపుతున్న ముక్కెర మంజులకు గ్రామాభివృద్ధి కమిటీ తరుపున రూ. 1000లు అధికారుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జయంతిని, ఎంపీడీఓ ఫణిచంద్రను వారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ కన్వీనర్ కొకన్వీనర్ సభ్యులు యువకులు మహిళలు ఉన్నారు.

కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్‌కు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్‌గా బాసని చంద్రప్రకాష్ ఎన్నికైనందుకు ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో పూలబొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్‌ను నియమించడం సంతోషకరమన్నారు. ఆయన గతంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, శాయంపేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నో సేవలను అందించారనిగుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, సామల రవీందర్, బాసని వెంకటపతి, పసునూటి రమేష్, బూర కుమారస్వామి,రజక సంఘ నాయ కులు నడిగొట్టు సాంబయ్య, పైండ్ల రమేష్, కొత్తపెల్లి రవి, నడి కొట్టు సాంబయ్య మొగిలి,రాజు, పున్నం సదానందం, అఖిల్, అరవింద్ పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు

అభినందించిన జిల్లా కలెక్టర్ డిఆర్డిఓ కౌసల్య దేవి



నవతెలంగాణ-వరంగల్

విధినిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా సెర్ప్ ఉద్యోగులను జిల్లా అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ఆదివారం ఖిల్లా వరంగల్ కుష్మ హల్ వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సత్యసరదాదేవి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అంద జేశారు. పేద మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసి పారిశ్రామిక రంగాల్లో సుస్థిరపరచుటకు నిరంతరం కృషి చేస్తున్న సెర్ప్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఐబి విభాగం) మునిగాల దయాకర్ ఏపిఎం సురేష్ సీసీలు యాకూబ్ సుజాతలతో పాటు అటెండర్ కమలమ్మ ఉత్తమ ఉద్యోగ అవార్డులను అందుకున్నారు. వీరిని అడిషనల్ కలెక్టర్ డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఆర్డిఏ సెర్ప్ ఉద్యోగులు అభినందించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -నర్సంపేట

76వ గణతంత్ర దినోత్సవంలో ఊరూరా.. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో పీ.ఉమారాణీ , ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ కిరణ్ కుమార్, కోర్టు ఆవరణంలో జడ్జి సాయికుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కమిషన్ జోనా, పోలీసు స్టేషన్ ఎదుట సీఐ రమణమూర్తి, మెడికల్ కాలేజీ ఎదుట ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్ దాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని 17వ వార్డు, 10వ వార్డులో శివ నగర్ యూత్ క్లబ్ వద్ద టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ప్రత్యేకాధికారులు జెండా ఆవిష్కరించారు. జాతీయ బ్యాంకులు, ప్రయివేటు బ్యాంకులు, ప్రయివేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ డిపో ఆవరణంలో మేనేజర్ ప్రసూన్న లక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు.

వరంగల్ : 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణితో కలసి డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఉత్తమ సేవలందించిన అధికా రులు, సిబ్బంది కి మేయర్ తో కలసి కమిషనర్ ప్రశంసా పత్రాల అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన కార్పొరేటర్లు, బల్దియా ఉద్యోగులకు వారు బహుమతుల ప్రధానం చేశారు.కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి, పల్లం పద్మ ముష్కమల్ల అరుణ, గుండు చందన, రమా, తేజస్వి, అరుణ కుమారి, బసవరాజు శిరీష, ఇమ్మడి లోహిత, మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, నల్లా స్వరూప రాణి, చింతాకుల అనిల్ కుమార్, జన్ను శిభారాణి, అరుణ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం వివిధ పార్టీల నాయకులు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త బబ్బుల వెంకటేశ్వర్లు హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ నాయకులు అడుప మహేష్, ఈర్ల రాజేందర్ అభివద్ధి కమిటీ ప్రతినిధులు ఈర్ల రాజు, కర్రు రాజేందర్, పిట్ట నగేష్, రమేష్ రెడ్డి అంజయ్య, అర్యుర్ కుమార్, బొల్లం రవి, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను, భారత రాజ్యాంగ గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కంభంపాటి కుమారస్వామి, తునికి రమేష్ బాబు, కటకం పెంటయ్య, చంద్రమౌళి, వేద ప్రకాష్, శ్రీనివాస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పున్నం కిరణ్, చందర్, రాంబాబు, రవి, శ్రీనివాస్, కేశవరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు. లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతీయ హైస్కూల్ లో జరిగిన గణతంత్ర వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు భారతమాత, సుభాష్ చంద్రబోస్, నెహ్రూ, తదితర జాతీయ నాయకుల వేషధారణలో పాఠశాలకు వచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలలో యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు త్రికోవెల వేణు, పాలకుర్తి ప్రసాద్, ఆకుల శ్రీధర్, రాజేష్ ఖన్నా, గౌస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. శివనగర్ లోని ఏకశిలా డిజి స్కూల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ బేటి కొండల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెక్కొండ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, సొసైటీ కార్యాలయాల్లో చైర్మన్లు మారం రాము, జలగం సంతప్‌రావు, గంట దామోదర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, గ్రామపంచాయతీలో కార్యదర్శి సదానందం, మండల పరిషత్‌లో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్సీలో ఎంఈఓ రత్నమాల, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ నాగరాజులు పతాకావిష్కరణ చేశారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, ఆటో యూనియన్, యువజన సంఘాల కార్యాలయాల్లో పతాకావిష్కరణలు చేపట్టి స్వీట్లు పంపిణీ చేశారు.

రాయపర్తి : మండల వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా జరిగింది. మండలంలో వాడ వాడన జాతీయ త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక మండల మెజిస్ట్రేట్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిషన్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ్ కుమార్, రైతు వేదిక వద్ద ఏఓ వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, తెలంగాణ స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ రామచంద్ర రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, లహరి పబ్లిక్ స్కూల్, శ్రీ మహాత్మ స్కూల్ విద్యార్థులు మహనుయుల వేషధారణలో ర్యాలీలు నిర్వహించారు. పిల్లలు చేసిన ర్యాలీలతో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. తదుపరి మిఠాయి పంపిణీ చేశారు.

నల్లబెల్లి : మండలంలోని గ్రామ గ్రామాన పాఠశాలలో, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఎంతో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుల గురించి మాట్లాడారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై వి గోవర్ధన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహమూర్తి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముప్పు కష్ణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకు, అధికారులకు మిఠాయిలను పంచారు.

ఖానాపురం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చేతుల మీదగా జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారుల చే జెండా ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఇంచార్జ్ ఎంపీడీవో,ఎంపీఓ సునీల్‌రాజ్, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పద్వీరాజ్, ఆఫీస్ సబార్డినేట్స్ వన, చంద్రమోహన్, రమేష్ లతోపాటు తదితర అధికారులు ఉన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్ నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి వెంకటస్వామి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాజగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఉదయ్‌రాజ్, జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎమ్ వెంకట రమణా రెడ్డి,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అపర్ణ,మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీదేవి, కేజీబీవిలో స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మాపశు వైద్యశాలలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ కె.రాజు,గ్రంధాలయంలో లైబ్రేరియన్ రామచంద్రం, ఆర్ఎంపి, పీఎంపీల సంఘం మండల అధ్యక్షులు దొమ్మాటి లక్ష్మీనారాయణ, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్ అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణలు చేశారు.

పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-పర్వతగిరి

పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మండలంలోని జమాల్ పురం గ్రామంలో ఆదివారం ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ ప్రాధాన్య పథకాలైన ఇందిరమ్మ ఇల్లు ఇందిర ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా పథకాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిపిఓ, కల్పన, తహసిల్దార్ టి. వెంకటస్వామి, ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి టి. ప్రశాంత్‌కుమార్, ఏపీఓ సుశీల్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలయ్య అభిమానుల స్వీట్ల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో ఆదివారం గణతంత్ర దినోత్సవంలో నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో నందమూరి బాలకృష్ణ అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. అఖిలభారత నందమూరి అభిమాన సంఘాల ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేసు లక్ష్మణ్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ వారసుడుగా నటనలో తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగునాట అభిమానులకు చూపించారని, అనర్గళంగా డైలాగులు చదివే సత్తా నందమూరి కుటుంబానికి ఉందని తన నటనను డైలాగుల పరంపరను పరిగపలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నందమూరి బాలకష్ణ అభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నందమూరి బాలకృష్ణ అభిమానులను అభినందించారు.పలు కార్యాలయలలో, స్వీట్లు అభిమానులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నందమూరి బాలకష్ణ అభిమానులు ఎం. నరసింహారెడ్డి, గరికపాటి రామ్ గోపాల్, ఉపేందర్, నంచర్ల లక్ష్మణ్ చారి, పైండ్ల రాములు, కాశ బోయిన మల్లయ్య, కొత్త వీరారెడ్డి ,యస్.ఉపేందర్, కాశ బోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





విచక్షణ విలువలు లేని అధికార పార్టీ నాయకులు

మాజీ జెడ్పీటీసీ ధర్మారావు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలో కాంగ్రెస్ పార్టీలో విచక్షణ విలువలు లేని నాయకులు ఉన్నారని, మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదనిమాజీ జెడ్పీటీసీ ధర్మారావు అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన సందర్భంగా మండలంలోని పిడియర్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చిల్లర రాజకీయాలు చేస్తూ ..రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఎలాంటి...ఆటకం కల్పించకుండా సహకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, బోడకుట్ల ప్రకాష్,జైపాల్ రెడ్డి,జక్కు మురళి,అంకతి నాగేశ్వరావు, కట్టయ్య ,రాజయ్య,రఘు, సిరిసే శ్రీకాంత్,ప్రమోద్, ధనుంజయ్, అభిషేక్,సంతోష్,రాజేందర్ ,నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

నవతెలంగాణ-వరంగల్

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కి వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ పక్షాన జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం ఇచ్చి శుభా కాంక్షలు తెలిపారు. జిల్లాలో పంచాయతీ సెక్రటరీల సేవలను గుర్తించి, వారికి ప్రాధా న్యత ఇస్తూ అధిక సంఖ్యలో జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డులు ఇచ్చినందుకు గాను వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ పక్షాన జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ ిషన్ జిల్లా కలెక్టర్ సత్య శారదకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానం దం, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్ నాయక్, దయ్యాల సదానందం, నాయకులు రఘు, అశోక్, కక్కెర్ల సదానందం, రజిత, స్రవంతి, మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-ఖానాపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇంచార్జ్ ఎంపీడీవో,ఎంపీఓ సునీల్‌రాజ్, బుధరావుపేట పంచాయతీ కార్యదర్శి దోమల రజిత, చిలకమ్మ నగర్ గ్రామ కార్యదర్శి తిప్పారపు సురేష్, దబ్బీర్పేట గ్రామ కార్యదర్శి అంబటి వరుణ్ కుమార్, ఈ పంచాయతీ ఆపరేటర్ సింగారపు ప్రవీణ్ కుమార్‌లను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు పొందారు. తమ సేవలు గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందించిన ఉన్నతాధికారులకు వారు అభినందనలు తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు కషి చేయాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు


ఆ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎందరో మహనుభావుల కృషితో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. హనుమకొండ బాల సముద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని అన్నారు. ఈడి, సిబిఐ, న్యాయవ్యవస్థలను తన పంజరంలో చిలుకలుగా మార్చుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపై వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. చివరకు అంబేద్కర్ అందించిన రాజ్యాంగం స్థానంలో మనస్మృతిని ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందుకే ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం,సుదర్శన్, రమేష్ దేవా, మాలోతు శంకర్,యాళ్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఏఈకి జిల్లా ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-దామెర

దామెర మండలానికి చెందిన విద్యుత్ ఏఈ గుర్రం రమేష్‌కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఈ అవార్డు తమకు మరింత బాధ్యతను పెంచిందని విద్యుత్ వినియోగదారులకు నాణ్యతతో కూడిన విద్యుత్తును ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు.



'శారద'లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

పరకాల పట్టణంలోని శారద విద్యాలయం స్కూల్లో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గండ్ర ఉమాదేవి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శారద విద్యాలయం ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాల 1956జనవరి 26న భారతదేశ రిపబ్లిక్‌గా అవతరించిందన్నారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. దేశంలోని పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని కష్టపడి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా నత్యాలు చేస్తూ కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజిని, నిరోష, రజిని, రజిత, సోనీ, నాగరాజు, తాజుద్దీన్, ప్రశాంత్, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా రజిత

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూర్ అంగన్‌వాడీ ఆరో సెంటర్ టీచర్ చుంచు రజిత జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా ఎంపికయ్యారు. హనుమకొండలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ టీచరుగా ఎంపిక కావడం పట్ల ఐసిడిఎస్ అధికారులు, టీచర్లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి పొంగులేటిని కలిసిన రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

తెలంగాణ రాష్ట్ర మంత్రి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేని శ్రీని వాస్‌రెడ్డి ఆదివారం వరంగ ల్‌కు విచ్చేసిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి కలిశారు. తన నూతన వాహనాన్ని మంత్రి ప్రారంభించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం



సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరుపాటి వంశీరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవావాలి

నవతెలంగాణ-నయీంనగర్

76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తూపురాణి సీతారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీతారం మాట్లా డుతూ అంబేడ్కర్ పొందు పరిచిన రాజ్యాంగాన్ని తీసివేసి దాని స్థానంలో మనుస్మతి ప్రవేశ



పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల సాధించుకున్న రిజర్వేషన్లు లేకుండా పోతాయని, మరల బ్రాహ్మణాధిపత్యం పెరిగి ఫ్యూడలిజం విజృభిస్తుందని, నిమ్న కులాలు అణచివేయబడుతుందని, అందుకని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గౌరవసలహాదారు సముద్రాల రామనర్సింహాచార్యులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగపలితంగా స్వాతంత్ర్యం సిద్దించి అనేక దేశాల రాజ్యాంగాలనుఅధ్యయనం చేసి ఉత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేశారని, ఇది ప్రజాస్వామ్య లౌకిక విలువలను ప్రతిబింబిస్తున్నదని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యం అందరిదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల బ్రహ్మయ్య, జె. ప్రభాకర్ రెడ్డి, వీరన్న, వేంకటేశ్వరస్వామి, నిర్మల, విద్యాదేవి, వుప్పు సమ్మయ్య, సత్యనారాయణ, బేతి శంకరలింగం, రహీం, ఆర్తి సంపత్కుమార్, గోపాల్ రెడ్డి, రాజమల్లు కె జ్యోతిరాణి, వనజ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర సమరయోధుల కార్యాలయానికి భవనం కేటాయింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన స్వతంత్ర సమరయోధుల సేవలకు గౌరవ సూచకంగా జమలాపురం కేశవరావు మెమోరియల్ భవనాన్ని కార్యాలయంగా కేటా యించి నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కూడా



చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు శ్రీ ఈ.వి. శ్రీనివాస్‌రావు కలిసి సమరయోధులకు కార్యాలయకలాపాలకు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ, "స్వతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేసి దేశ ప్రజలకు స్వేచ్ఛను అందించారు. అలాంటి మహనీయుల సేవలను గుర్తించి, గౌరవించడం మన ప్రతిజ్ఞగా ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, స్వతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు

నవతెలంగాణ-శాయంపేట

జాతీయ రహదారి భద్రతామాసం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నిర్వహించని జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కన బరిచారు. వ్యాస రచనలో మొదటి బహుమతి 9వ తరగతి విద్యార్థిని లక్ష్మి ప్రసన్న, 6వ



తరగతి విద్యార్థిని సహస్ర గెలుపొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజని తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు.

సాయితేజకు గ్రామస్తుల సన్మానం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని కౌకొండ ప్రాథమికోన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ జెండా ఆవిష్కరించారు. సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పూరేళ్ల సాయితేజ జనవరి నెలలో జరిగిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి జిల్లా మొదటి ర్యాంక్ సాధించినందుకు కౌకొండ గ్రామస్తుల సమక్షంలో గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సోషల్ ఉపాధ్యాయులు సాంబమూర్తిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మేకల కుమారస్వామి, మేకల సాంబయ్య, జలుగూరి రమేష్, జలుగూరి పరమేష్, యువజన నాయకులు, మేకల ప్రవీణ్, చుక్క సూర్యం, ప్రవీణ్, దిలీప్, రాజు, రత్నాకర్, అర్జున్, చంటి, ప్రభాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జెండా ఎగరావేసి జాతీయ గీతాలాపన చేశారు. ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఈ వేడుకలో పాల్గొన్నారు. అంతక ముందు ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురావేశారు.భారత రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబేదారి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకటొరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా అధికారులతో పాటు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్ భవన్‌లో..

టీఎన్‌జీఓస్ భవన్‌లోగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ జెండాను ఆవిష్కరించారు.ఉద్యోగులు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనది అని పేర్కొంటూ రాజ్యాంగం పౌరులకు హక్కులను, బాధ్యతలను అందించింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రామునాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నేతలు లక్ష్మణ్‌రావు, ఆకుల రాజమౌళి, సురేష్, రాజేష్‌ఖన్నా, రాజీవ్, అనూప్, ప్రణయ్, పథ్వి, సుధాకర్, ఉదయ్, మెహబూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యాసంస్థలు, యువజన కుల సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో సీఐ ఆర్ సంతోష్ కుమార్ జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు మిఠాయిలను పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన, అత్మకూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి శ్వేత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆత్మకూరు పాత బస్టాండ్ సమీపంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు ముదిరాజ్ సంఘం భవనం ముందు మత్స్య పరి శ్రామిక సహకార సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి జాతీయ జెండాలను ఎగురవేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాపని రవీందర్, జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆత్మకూరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆవరణలో మండల అధ్యక్షులు సముద్రాల విజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎ సిఎస్ చైర్మన్ ఏరు కొండ రవీందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ



సర్పంచ్ నాగెల్లి సామిల్, పిఎసిఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రం వేలేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద, తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, పాఠశాలలలో, వేలేరు శివాజీ యూత్ ఆధ్వర్యంలో, గాంధీ సెంటర్ వద్ద, అంగన్వాడీ కేంద్రాలలో, నలు కూడళ్లలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. వేలేరు జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానో పాధ్యాయులు జి రాజన్న ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త వేలేరు వాసి అయిత శ్రీనివాస్ 5వేలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరి రాణి రెండు వేల రూపాయలతో క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శివాజీ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల టాపర్స్కి షీల్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలను, శివాజీ యూత్ సభ్యులను హెచ్ఎం జి రాజన్న, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేలేరు శివాజీ యూత్ అధ్యక్షులు వరికోలు రాజేష్, ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్, కార్యదర్శి ఇట్టబోయిన రమేష్, సంయుక్త కార్యదర్శి అయ్యాక స్వరాజ్ రెడ్డి, డైరెక్టర్లు రాజు, రమేష్, అనిల్, యూత్ అసోసియేషన్ సభ్యులు గవర్నమెంట్ స్కూల్ యాజమాన్యం మాజీ ఎంపీటీసీ బత్తుల జ్యోతి, సీఆర్పీ శ్రీనివాస్, మండల, గ్రామాల, అధికారులు, నాయకులు, పాఠశాలల సిబ్బంది , ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ పంచాయతీ ఆవరణలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో చేతన్ కుమార్, రైతు వేదికలో ఏవో జైసింగ్, వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ అజ్మీర శ్రీరామ్ జండా ఆవిష్కరించారు. బస్టాండ్ కూడలిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడి టీచర్లు జాతీయ జెండా ఎగరవేశారు. మండలంలోని ఆటో, హమాలి, తాపీ మేస్త్రి యూనియన్ ల, అలాగే కుల సంఘాల అధ్యక్షులు జెండాలు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిటి సత్యనారాయణ, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

నయీంనగర్ : గణతంత్ర దినోత్సవన్ని పుర స్కరించుకొని 56వడివిజన్ డివిజన్‌లోని గ్రామపంచాయతీ, డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో కార్పొరేటర్ సిరంగి సునీల్ జెండాను ఆవిష్కరించి డివిజన్ ప్రజలకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ కందుకూరి పూర్ణచందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిరం రవీందర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్ ,గీత కార్మిక విభాగం చైర్మెన్ బొమ్మ చంద్రమౌళి గౌడ్ ,మాజీ ఎంపిటిసి దూలం రాజు గౌడ్, మర్రి ప్రభాకర్ ,కందుకూరి మహేందర్ ,లోకిని చందర్ పవన్, శంకర్ గూడెం రమేష్ తుపాకుల దశరథం, మీసాల రమేష్ ఇమ్మడి రాజేంద్రప్రసాద్, పులి రాజేష్, జవహర్ కాలనీ అధ్యక్షులు సోమయ్య, వివిధ కాలనీ ప్రముఖులు అధ్యక్షులు ప్రముఖులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింగిళి మహిళా కళాశాలలో గణతంత్ర వేడుకలు

వడ్డేపల్లి పింగిళి మహిళా కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బత్తిని చంద్ర మౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి కాడెట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి అస్తమించని సామ్రాజ్యం అయినా బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం పొందిన తర్వాత గడిచిన 76సంవత్సరాల్లో దేశం శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, యన్ సీసీ, కేర్ టేకర్ డాక్టర్ సువర్ణ, యన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, పీడీ ఇంచార్జి జ్యోతి, డా రేణుక డాక్టర్ అరుణ, ఇతర ఫాకల్టీ మెంబెర్స్, బోధనేతర సిబ్బంది, యన్ సీసీ సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి, జూనియర్ అండర్ ఆఫీసర్ దివ్యశ్రీ, కాడేట్స్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లో సిఐ రంజిత్రావు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీఓ ఫణిచంద్ర, వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, గురుకుల పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యనారాయణ విద్యార్థులు పెన్నులు, బుక్స్ పంపిణీ చేశారు.

ఐనవోలు : మండలంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవస్థాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండిట్లు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి, జూనియర్ అసిస్టెంట్స్ కిరణ్ కుమార్, సంజీవరావు, తిరుమలేష్, ప్రేమ్ కుమార్, ఒక పూజారులు మజ్జిగ మహేందర్, మజ్జిగ అశోక్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

నక్కలగుట్ట : 31వ డివిజన్లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం న్యూ శాయంపేటలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పార్టీ ఆఫీసు ఆవరణలో జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు.

దామెర : దామెర మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఒగ్లాపూర్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, జాతీయ జెండాను ఎగురవేశారు.



ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న గువ్వ శ్రావణ్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ఎక్సైజ్ కార్యాలయ ఉద్యోగి గువ్వ శ్రావణ్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సీపీ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్,కార్యాలయ సిబ్బంది వారిని అభినందించారు.

ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకున్న రామినేని

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ఎక్సైజ్ కార్యాలయ సూపరింటెండెంట్ రామినేని శ్రీనివాస్‌రావు జిల్లా కలెక్టర్, సీపీ చేతుల మీదుగా



ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది వారిని అభినందించారు.

సీఎం కప్పులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-వేలేరు



జెడ్పిహెచెస్ ఎర్రబెల్లిలో మండల విద్యాశాకాధికారి, హెచ్ ఎం మొగిలిచెర్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో ప్రతిభకనబరచిన విద్యార్థులకు, సీఎం కప్పులో భాగంగా స్కూల్లో మండల స్థాయిలో, హనుమకొండ జిల్లా స్థాయిలో విజేతలై రాష్ట్రస్థాయిలో పాల్గొన్న జెడ్పిఎస్ఎస్ ఎర్రబెల్లి విద్యార్థిని విద్యార్థులు వినయ్, అమృత, సాయి సిద్ధార్థ, శ్రావణి, ప్రీతిలకు మెమెంటో సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజ్ కుమార్ ఉపాధ్యాయులు సమ్మయ్య, అమిత, తదితర ఉపాధ్యాయ బృందం, గ్రామ అధికారులు, నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని తాటికాయల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ననుబాల చంద్రమౌళి, పెసరు బొందయ్య గ్రామ అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చి, ప్రశంసనీయమైన నిర్ణయాలు తీసుకున్నారు.10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థుల కోసం స్నాక్స్ కోసం అవసరమైన రూ.5,000 నుండి 6,000 వరకు డబ్బును అందించేందుకు హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల స్థాయికి ధీటుగా మన పాఠశాల కూడా అభివద్ధి చెందాలని, 110 మంది హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు (లోయర్ మరియు టీ-షర్ట్) అందించేందుకు హామీ ఇచ్చారు. దాదాపు వాటి విలువ 50,000 నుండి 60,000 వరకు ఉంటుందని అంచనా వేసి వాటిని త్వరలోనే అందించుటకు కృషి చేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన చంద్రమౌళి, పెసరు బొందయ్యలకు గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్ట్ల బహుకరణ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన సామల వీరేశం, దిడ్డి సాంబ య్యల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల భిక్షపతి, దిడ్డి రమేష్లు ఆది వారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టై బెల్టను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు దాతలు టై బెల్టు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ లోకంబోయిన అనురాధ, మామిడి తిరుపతమ్మ, బాసని సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందుస్తు అరెస్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాల అమలు కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యటనలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా హసన్‌పర్తి పోలీస్‌లు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీకుమార్,66 వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,నాయకులు చంద్రమోహన్, జట్టి రాజేందర్, మేక భగవాన్‌రెడ్డి, కొయ్యడ గోపికృష్ణ, ఇల్లందుల గణేష్,సౌరం నాగరాజు, నలిగేటి సాంబయ్య ఉన్నారు.



ఎలుకతుర్తి విద్యార్థికి అవార్డు

నవతెలంగాణ-ఎల్కతుర్తి


తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రత క్విజ్ పోటీల్లో హనుమకొండ జిల్లా నుండి పైడిపెల్లి మోక్షిత్ కృష్ణన్ మొదటి బహుమతి పొందారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కమిషనరేట్ పరియడ్ గ్రౌండ్లో కలెక్టర్ ప్రావీణ్య, సీపీ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు మోక్షిత్ కృష్ణన్ ఎంపిక కావడంతో అభినందించారు.



ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు గుర్తించి అందించే ప్రతిభ పురస్కారాలకు ఆత్మకూర్ మండల రెవెన్యూ అధికారి జగన్మోహన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పొన్నగోటి సతీష్ ఎంపిక అయ్యారు. ఆదివారం వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రావీణ్య పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, నగర మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. తమకు గుర్తింపు అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు.



ఎల్కతుర్తి మోడల్ స్కూల్ విద్యార్థినులకు బహుమతులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఎల్కతుర్తి మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన నాటికకు హనుమకొండ జిల్లాస్థాయి అవార్డు లభించింది. విద్యార్థినులు హింగే లక్కీ, బుస్సారి ప్రణీత, కుర్ర సింధుజ జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా నాటికను ప్రదర్శించారు. ఆ నాటికకు తృతీయ బహుమతి దక్కింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారికి హనుమకొండ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీసీ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. తతీయ బహుమతితో, పాటు ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థినులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



విలేజ్ ఇన్నోవేషన్ అవార్డును అందుకున్న శ్రీవర్ధన్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఇంటింటా ఇన్నోవేషన్ టీజీఐసీ కార్యక్రమంలో భాగంగా అడ్వాన్స్ అంబులెన్స్ నావిగేషన్, కమ్యూనికేషన్ సిస్టంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ రాధారం శ్రీనివాస్ కుమారుడు శ్రీవర్ధన్ అవార్డును అందుకున్నారు. ఆదివారం రిపబ్లిక్ డే ఉత్సవాల్లో భాగంగా శ్రీవర్ధన్‌కు గ్రామ పంచాయతీ ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌ను పలువురు గ్రామ ప్రముఖులు విద్యాభిమానులు, గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

మంత్రి పొంగులేటిని కలిసిన రాజభద్రయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. హసన్‌పర్తి మండలంలోని



పెంబర్తి గ్రామంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాల అమలు కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, కాంగ్రెస్ పార్టీ గూర్చి చర్చించారు. తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని మంత్రి పొంగులేటిని కోరారు.

ప్రజాసేవకు పద్మశ్రీ..

ఎమ్మార్పీఎస్ సంబరాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



స్థానిక బచ్చన్నపేట మండల కేంద్రంలో గౌరవ మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడాన్ని హర్షిస్తూ కేకు కట్ చేసి డప్పుల శబ్దాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీయస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగలి పాల్గొ మాట్లాడుతూ ప్రజా సేవకు పద్మశ్రీ దక్కిందని నలభై ఏళ్ల ప్రజా జీవితానికి ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమనికి దక్కిన ఘనత అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు అలువాలనర్సింగ రావు మాదిగ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, బేడా బుడగ జంగం మండల అధ్యక్షులు సిరిపాటి రాందాస్, ఇరుగు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూల్‌లో వంటశాల నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం మార్త అధ్యక్షతన వంటశాల నిర్మాణ దాత పాఠశాల పూర్వ విద్యార్థి, మేనేజింగ్ డైరెక్టర్ - ఆర్9 ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ-హైదరాబాద్ ప్యాట రవి, తండ్రి ఎతీక్షపతి చేతుల మీదుగా ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మల్లికార్జున్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, అమ్మబడి ఆదర్శ కమిటీ సభ్యులు ప్యాట సరిత , పెద్దలు నల్ల నర్సయ్య , పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరి మల్లేశం,పేరెంట్స్ బోయిని రమేష్, బాల్నే సత్యనారాయణ, పులకరం యాకయ్య, ఎడ్ల వసంత్, కేమిడి పరుశురాములు, పల్లపు కార్తీక్, మోత్కుపల్లి శేఖర్, మహేశ్వరం వెంకటేష్, దేవరాయ కృష్ణ, పల్లపు నాగరాజు, గట్టగల కృష్ణ పులకరం కృష్ణ, ప్యాట మౌనిక, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనగందుల వెంకటేష్, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ యుగంధర్‌ల ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీ యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు క్రికెట్ టోర్నమెంట్ నందు గెలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండవ బహుమతిగా రూ.3వేలు నగదు బహుమతిని అందించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, ఎనగందుల వెంకటేష్, బిర్రు సత్యనారాయణ, బత్తిని వెంకటేష్, మాచర్ల శ్రీను, రచ్చ సత్యనారాయణ, బిట్ల విజయ్, కామిని సమ్మయ్య, దోర్నాల యాదగిరి, బీమనాథం హరీష్, బిర్రు రామలింగం, బిట్ల భాస్కర్, కొండ శ్రీను, చక్రాల దేవానంద్, బిర్రు రామకృష్ణ, పల్ల శ్రీను, దుస్స శ్రీను, బిర్రు శ్రీను, రచ్చ నరేష్, ఎనగందుల భాను, గోలి సత్యనారాయణ, బత్తిని కిషోర్, బిట్ల నాగేంద్రబాబు, బిట్ల శివ, కొండ కిరణ్ తదిదరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్య ముందంజ

నవతెలంగాణ-జఫర్‌గడ్

సమాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాల్‌లో ఆర్యవైశ్య సంఘం మండల శాఖ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైన ప్రమోద్ కుమార్ మాట్లాడుచూ జిల్లాలోని జఫర్ గడ్, పాలకుర్తి, నర్మెట్ట మండల శాఖల నూతన కార్యవర్గాలు ఎన్నికైనట్లు వివరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అందరినీ ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపీరాం, అడ్మినిస్ట్రేషన్ అధికారి మన్సుర్, వివిధ శాఖల చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు వారి కుటుంబ సమేతంగా, సంబంధిత ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూత్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్ గడ్ గ్రామ యూత్ అసోసియేషన్ కమిటీ ఆదివారం మండల కేంద్రంలోఎన్నుకోవడం జరిగింది. ఇది పార్టీలకు గాని, కుల మత బేధాలు లేకుండా ఎన్నుకున్నారు. . గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తుంది. జఫర్ గడ్ యూత్ కమిటీ అధ్యక్షులు నీలం శేఖర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ జాకీర్, సెక్రటరీ తాటికాయల సురేష్, వైస్ సెక్రటరీ తాటికాయల నాగరాజు, కోశాధికారి ముడికే రాజశేఖర్, సిరికొండ అర్జున్, సలహాదారులు, చవనబోయిన అరుణ్‌కుమార్, సలహాదారులు, పుట్ట సుధీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..











పెంబర్తిలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు సిద్దులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ కార్యాలయంలో..

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ ఎస్‌యూ ఐ కార్యాలయ వద్ద ఆదివారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలివేరు అభిగౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని, ఆయా నాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్‌యూఐ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడకండ్ల

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పార్టీలకు చెందిన అధ్యక్షులు, కుల సంఘాలకు చెందిన యువజన నాయకులతో పాటు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

దేవరుప్పులలో..

76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో లక్ష్మీనా రాయణ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సృజన్ కూమర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ జాతీయ జెండాలను ఎగుర వేశారు

బచ్చన్నపేట:

మండల కేంద్రంతో పాటు గ్రామాలలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఎంటి ప్రకాష్ రావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారని, భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం జనవరి 26ను "భారత గణతంత్ర దినోత్సవం"గా జరుపు కుంటారని తెలిపారు.అలాగే.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ.. సెల్యూట్ చేసేదే ఈ రిపబ్లిక్ డే అని అన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్:

భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, రఘునాథ పల్లి పరిధిలోని గ్రామాల్లో వాడవాడలా పాఠశాలల్లో, గ్రామ పంచాయితీలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేయి గొంతులు లక్ష డప్పులు

మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో "వేయి గొంతులు - లక్ష డప్పుల మహాప్రదర్శన"ను నిర్వహిస్తున్నామని ఈ మహా ప్రదర్శనకు మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు లక్ష డప్పులై దండోరా వేసేందుకు ఇంటికొక డప్పుతో హైదరాబాద్ కు తరలిరావాలని సినిమా గేయ, రచయిత మిట్టపలి సురేందర్ మాదిగ పిలుపు ఇచ్చారు. శనివారం రాత్రి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దండోరా కళామండలి ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలిలో డప్పుల ప్రదర్శన చేసి వెయి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం కోసం మాదిగలతో చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కడారి శ్రీను రాష్ట్ర దండోరా కళామండలి సంజీవ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి ప్రతాప్‌లు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవం లేకుంటే కుట్రలు చేసే వారిపై చావు డప్పు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు వీరయ్య, తిరుపతి పటేల్, రవిగౌడ్, ఎడ్ల రాజు, మార్కెట్ డైరెక్టర్ శ్రీలత, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు..

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ఆదివారం చల్ల ప్రమీల, జూ కొంటి మల్లయ్యలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కోడూరు శివకుమార్‌గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి భరోసా కల్పించి అంత్యక్రియల గాను చెరో రూ.5000 ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో మల్లసిద్ధి రాములు సిద్ధారెడ్డి, రామాంజనేయులు తేలు శ్రీనివాస్, ఇటుకల అభినయ్, బింగి భరత్, ఓరుగంటి ఐలయ్య, కర్రె చంద్రయ్య, చల్ల మైపాల్ రెడ్డి, చల్ల కిషన్, వంగపల్లి అశోక్, చల్ల బాబు, జవ్వాజి నర్సింహులు, చల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక కుందారం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1998-1999 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు కొత్తపల్లి అశోక్, ఓరుగంటి స్వప్న, తిరుమలేష్, కొంగరి భాస్కర్, మహమ్మద్ సలీం, ఓరుగంటి జయసింహ, రేసు కృష్ణ, వారి మిత్ర బృందం సహకారంతో పాఠశాల అభివద్ధి కోసం రూ.పదివేల నగదు తో పాటుగా ఆటలలో గెలుపొందిన విద్యార్థినివిద్యార్థులకు సుమారు రూ.పదివేల విలువచేసే షీల్డ్‌ను అందజేశారు.